PRGI NO : TGTEL/26/A2002
EDITOR: PEMBI MAHENDHAR

# నవగీతం

NAVAGEETAM DINAPATHRIKA
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 86 | పేజీలు : 8 | శుక్రవారం 21 ఆగస్టు 2026 | వెల : 4/-

PRGI.NO.TGTEL/26/A2002
నవగీతం
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
నవగీతం తెలుగు దినపత్రిక లో పనిచేయుటకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లాలో నియోజకవర్గ ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
Cell: +919912484184
Email: navageetamnews@gamil.com
Website: www.navageetam.com




## ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం

- కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌లపై స్టే ఎత్తివేతకు నిరాకరణ
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డేంజర్ బెల్స్ మోగుతున్నాయన్న తెలంగాణ హైకోర్టు
- ఉచిత పథకాలకు నిధుల మళ్లింపు వల్ల అత్యవసర రంగాలపై ప్రభావం పడుతోందని వ్యాఖ్య

హైదరాబాద్

తెలంగాణలో అమలవుతున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాల చట్టబద్ధత, ఉచిత పథకాలకు నిధుల వినియోగంపై దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ హైకోర్టు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ పథకాల నిధుల విడుదలపై ఉన్న మధ్యంతర స్టేను ఎత్తివేసేందుకు జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ ధర్మాసనం నిరాకరించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై 'డేంజర్ బెల్స్' మోగుతున్నాయని హెచ్చరించిన ధర్మాసనం... పరిమితి లేకుండా ఉచిత పథకాలకు నిధులు మళ్లించడం - మిగతా3లో

## సెప్టెంబరు 15 నాటికి
# పూర్తయ్యేలా కసరత్తు

- రెండో విడత ఇందిరమ్మ ఇళ్లపై బిగ్ అప్డేట్
- సెప్టెంబర్ 15 నాటికి లబ్ధిదారుల ఎంపిక
- వచ్చే నెల 15 నాటికి ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలు
- ఒక్కో నియోజకవర్గంలో 2,500 మందికి కేటాయింపులు
- రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.10,400 కోట్లు కేటాయింపు



హైదరాబాద్

ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత లబ్ధిదారులను సెప్టెంబరు 15 నాటికి ఎంపిక చేసి, మంజూరు పత్రాలు అందించేలా హౌసింగ్ కార్పొరేషన్ ఏర్పాట్లు చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 2.50 లక్షల ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్యూర్ పరిధి మినహాయించి రాష్ట్రంలోని 100 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 2,500 చొప్పున ఇళ్లను నిర్మించి ఇవ్వనుంది. తెలంగాణలో 50 వేల మంది వరకు గుడిసెల్లో నివసిస్తున్నట్లు అధికారుల సర్వేలో తేలింది. రెండో విడతలో వీరందరికీ మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అలాగే 'రూఫ్ పునఃప్రారంభం' అనే కొత్త పథకం పేరుతో నియోజకవర్గానికి 700 చొప్పున 70 వేల ఇళ్లు మంజూరు చేయనున్నారు. తుది జాబితాను కలెక్టర్ పరిశీలించిన తర్వాత దస్త్రం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి - మిగతా3లో

## విద్యార్థుల కంటే మంత్రుల కుక్కలకే మెరుగైన సౌకర్యాలు

- వారి పిల్లలను ప్రభుత్వ స్కూళ్లకే పంపాలి : దీప్కే
- మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి దాదా భూసే రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ కన్వీనర్ అభిజీత్ దీప్కే డిమాండ్
- పాఠశాలల దుస్థితికి ప్రజాప్రతినిధులు, మంత్రులే బాధ్యత వహించాలి





## నిధుల్లో కేవలం 0.01% మాత్రమే ఖర్చు

- PM CARES నిధిపై ఖర్గే ప్రశ్నలు
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో కేవలం రూ. 87.85 లక్షలు మాత్రమే ఖర్చు చేశారని ఖర్గే వెల్లడి
- అత్యవసర పరిస్థితుల కోసం ఏర్పాటు చేసిన నిధిలో వేల కోట్ల రూపాయలు ఎందుకు మూలుగుతున్నాయని ప్రశ్న




## రాష్ట్రాల జల వివాదాలకు
# చర్చలే శరణ్యం

- ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగిస్తే ఎవరికీ ప్రయోజనం ఉండదు
- న్యాయస్థానాలు, ట్రిబ్యునళ్లు ఈ సమస్యలను పరిష్కరించలేవు
- సెప్టెంబర్‌లో 4 రాష్ట్రాల సీఎంలతో ఢిల్లీలో భేటీ నిర్వహిస్తాం
- సదరన్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా



హైదరాబాద్/చెన్నై

దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి దేశ ప్రగతికి మూలాధారమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. జలవివాదాలను న్యాయస్థానాలు, ట్రిబ్యునళ్లు పరిష్కరించలేవని.. పరస్పర సంప్రదింపులతోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుకోవడం తప్పు కాదని.. అయితే ఆ నెపంతో నీటిని సముద్రంలోకి వదిలేస్తూ ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగిస్తే ఏ ఒక్కరికీ ప్రయోజనం ఉండదన్నారు. అందుకే తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక మధ్య నెలకొన్న జల వివాదాలపై చర్చించడానికి సెప్టెంబర్ తొలి వారంలో ఢిల్లీలో ఆయా రాష్ట్రాల సీఎంలతో సమావేశం నిర్వహిస్తామని అమిత్ షా ప్రకటించారు. తమిళనాడులోని మహాబలిపురంలో గురువారం జరిగిన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ భేటీలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లడంతో), తమిళనాడు సీఎం సి.జోసెఫ్ విజయ్, ఏపీ సీఎం చంద్రబాబు, కర్ణాటక సీఎం డి.కె.శివకుమార్, - మిగతా3లో



నవగీతం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
21 ఆగస్టు 2026

# విద్యార్థుల కంటే మంత్రుల కుక్కలకే మెరుగైన సౌకర్యాలు

మహారాష్ట్ర విద్యాశాఖ మంత్రి దాదా భూసే రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ కన్వీనర్ అభిజీత్ దీప్కే డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు దయనీయ స్థితిలో ఉన్నాయని, విద్యార్థుల కంటే మంత్రుల కుక్కలకే మెరుగైన సౌకర్యాలు అందుతున్నాయని ఆయన ఆరోపించారు. గత వారం 'స్కూల్ ఠీక్ కరో' (ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచండి) అనే ప్రచారాన్ని ప్రారంభించిన దీప్కే బృందం, తాజాగా లాతూర్ జిల్లాలోని ఓ పాఠశాలను సందర్శించింది. ఈ క్రమంలోనే మీడియాతో మాట్లాడిన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. పాఠశాలల దుస్థితికి ప్రజాప్రతినిధులు, మంత్రులే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. అనేక పాఠశాలల్లో సరైన తరగతి గదులు, బెంచీలు, మరుగుదొడ్లు, సురక్షితమైన రహదారి సౌకర్యాలు వంటి కనీస వసతులు కూడా లేవని విమర్శించారు. కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల పట్ల జంతువుల కంటే హీనంగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆరోపించారు.




"ఇది విద్యార్థుల జీవితాలకు సంబంధించిన విషయం. రాజకీయ నాయకులు విద్యార్థుల కోసం ఏమీ చేయనప్పుడు, ప్రజలు వారికి ఎందుకు ఓటు వేయాలి? కేవలం హెలికాప్టర్లలో తిరగడానికే ప్రజలు వారికి ఓట్లు వేస్తారా? తమ పిల్లలు ఎలాంటి పరిస్థితుల్లో చదువుకుంటున్నారో ప్రజలు గమనించాలి. ఈ మంత్రుల కుక్కలకు కూడా దీనికంటే మెరుగైన సౌకర్యాలు ఉంటాయి. ఏ రాజకీయ పార్టీకి చెందినవారైనా సరే, తమ గ్రామానికి వచ్చే నాయకులతో విద్య కోసం కృషి చేయాలని ప్రజలు డిమాండ్ చేయాలి. విద్య కోసం పని చేసేంత వరకు ఓట్ల కోసం మా ఇంటి గుమ్మం వద్దకు రావద్దని వారికి తేల్చి చెప్పండి. రాజకీయాల కోసం మనం కుల, మతాల జెండాలు పట్టుకుని ఇళ్ల నుంచి బయటకు వస్తాం. అదే విధంగా, మన పిల్లల పాఠశాలల కోసం కూడా మనం బయటకు రావాలి. వీరు ఎప్పుడూ మతం ప్రమాదంలో ఉందని చెబుతుంటారు. ఇన్ని ఏళ్లలో అంతం కాని మతం, మీ హయాంలోనే అంతమైపోతుందా? మతం ఎక్కడికీ పోదు, కానీ పిల్లల భవిష్యత్తు మాత్రం దెబ్బతినవచ్చు."

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకోవడానికి మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని దీప్కే కోరారు. అనేక ఏళ్లుగా అధికారంలో ఉన్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలల్లో గణనీయమైన మార్పులు తీసుకురావడంలో సర్కార్? విఫలమైందని దీప్కే ఆరోపించారు. "పాఠశాలల పరిస్థితి చూస్తుంటే విద్యాశాఖ మంత్రి ఆ పదవిలో కొనసాగకూడదని నాకు అనిపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచాల్సిన ఆవసరాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోవాలంటే, మంత్రులు, ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ఈ పాఠశాలల్లోనే చదివించాలి. వర్షం కారే రేకుల పైకప్పులు, సరిపడా బెంచీలు లేని పాఠశాలల్లో విద్యార్థులు ఇంకా చదువుకుంటున్నారు. పదేళ్లలోనూ ఈ కనీస సమస్యలను పరిష్కరించలేకపోతే, ప్రభుత్వం ఏం సాధించిందో వివరించాలి." అని ఆయన అన్నారు.

జబీూ బృందం ఇంతకుముందు తనిఖీ చేసిన పాఠశాలలో అపరిశుభ్రమైన పరిస్థితులపై కూడా దీప్కే ఆందోళన వ్యక్తం చేశారు. ఆవరణలో పేరుకుపోయిన పనికిరాని వస్తువులు, చెత్తతో పాములు రావడానికి అనుకూలమైన పరిస్థితులను సృష్టించాయని ఆరోపించారు. పాఠశాలల్లో పాముకాటు వల్ల పిల్లలు మరణించినట్లు వస్తున్న వార్తలను ప్రస్తావిస్తూ, సురక్షితమైన విద్యా వాతావరణాన్ని కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఇలాంటి ఘటనలు రుజువు చేస్తున్నాయన్నారు. జబీూ తనిఖీల కారణంగా అధికారులు పాఠశాలల్లో కొన్ని పనులు చేపట్టడం ప్రారంభించారని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ప్రజల భాగస్వామ్యం చాలా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో చీజుజు పేపర్ లీక్ కేసుపై జరుగుతున్న జదీ× దర్యాప్తు గురించి దీప్కే స్పందిచారు. ఈ దర్యాప్తు కేవలం కింది స్థాయి నిందితులపైనే దృష్టి సారిస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. అదే సమయంలో పెద్ద వ్యక్తులను కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. "వ్యవస్థలోని ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండా ఇలాంటి ఘటన జరిగిందని నమ్మడం కష్టం. కేవలం కొందరు కింది స్థాయి వ్యక్తులను అరెస్టు చేసి చర్యలు తీసుకున్నామని చెప్పుకోవడం సరిపోదు." అని ఆయన అన్నారు. జెన్? జీ ఆందోళనలను ప్రస్తావిస్తూ 2029 ఎన్నికల నాటికి యువత ఒక బలమైన ఓటర్ల శక్తిగా మారుతారని, రాజకీయ పార్టీలు వారి సమస్యలను పరిష్కరించాల్సి ఉంటుందని అన్నారు.

## మోహన్ భగవత్‌కు దౌత్య మర్యాదలు వద్దు..



ఆర్ఎస్ఎస్‌పై ఆంక్షలు విధించాలని అమెరికాకు చెందిన మత స్వేచ్ఛల కమిషన్ (యూఎస్సీఐఆర్ఎఫ్) డిమాండ్ చేసింది. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఈ నెల 29న న్యూయార్క్ పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో ఈ ప్రతిపాదన రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. భగవత్‌తో పాటు ఆర్ఎస్ఎస్ నేతలకు అమెరికా ప్రభుత్వం ఉన్నత స్థాయి దౌత్య మర్యాదలు ఇవ్వొద్దని కమిషన్ సభ్యులు కోరారు. ఆర్ఎస్ఎస్‌కు చెందిన అనుబంధ సంస్థలు భారత్‌లో మైనారిటీలపై దాడులకు పాల్పడ్డాయని యూఎస్సీఐఆర్ఎఫ్ ఛైర్మన్ ఆసిఫ్ మహమూద్ ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఆర్ఎస్ఎస్ సభ్యుడేనని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ నేతలపై ఆంక్షలు విధించాలని కమిషనర్ జీన్ మిల్స్ సూచించారు. మత స్వేచ్ఛ ఉల్లంఘనలకు బాధ్యులైన ఆర్ఎస్ఎస్ సభ్యులపై చర్యలు తీసుకోవాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. మార్చిలో విడుదల చేసిన వార్షిక నివేదికలోనూ భారత్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన యూఎస్సీఐఆర్ఎఫ్.. ఆర్ఎస్ఎస్, రా వంటి సంస్థలపై ఆంక్షలు విధించాలని సిఫార్సు చేసింది. అయితే యూఎస్సీఐఆర్ఎఫ్ ఆరోపణలను భారత్ గతంలోనే ఖండించింది. భారత్‌పై వక్రీకరించిన, ఏకపక్ష చిత్రాన్ని ఆ సంస్థ చూపుతోందని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అనుమానాస్పద వర్గాలు, భావజాల కథనాల ఆధారంగా యూఎస్సీఐఆర్ఎఫ్ నివేదికలు తయారవుతున్నాయని విమర్శించింది. భారత బహుళత్వ సమాజంపై తప్పుడు ముద్ర వేసేందుకు ఆ సంస్థ ప్రయత్నిస్తోందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మండిపడ్డారు. అమెరికాలో హిందూ దేవాలయాలపై దాడులు, భారతీయులపై పెరుగుతున్న అసహనాన్ని ముందుగా పరిశీలించాలని సూచించారు.

## 'విరాళాల దోపిడీకి రామమందిర ట్రస్ట్ సరిపోలేదా?'




అయోధ్య రామమందిర విరాళల చోరీ, పీఎం కేర్స్ నిధి వినియోగంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నలు లేవనెత్తారు. ్రావీ జూా=జుూ నిధి, రామమందిర ట్రస్ట్ రెండూ ప్రధాని మోదీ పర్యవేక్షణలోనే ప్రకటించాయని, రెండింటికీ విరాళాలు అందుతాయని ఆయన తెలిపారు. పీఎం కేర్స్ ట్రస్ట్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నివేదికను ప్రస్తావిస్తూ జవాబుదారీతనాన్ని డిమాండ్ చేశారు. ఆ ఏడాదిలో కేవలం రూ. 87.85 లక్షలు మాత్రమే ఖర్చు కాగా, నిధిలో సుమారు రూ. 8,452 కోట్ల ముగింపు నిల్వ ఉందని ఆయన పేర్కొన్నారు. 2024-25లో జరిగిన ఖర్చు నిధి ముగింపు నిల్వలో కేవలం 0.01 శాతం మాత్రమేనని ఖర్గే ఎక్స్? వేదికగా ఆరోపించారు. అత్యవసర పరిస్థితుల కోసం ఏర్పాటు చేసిన నిధిలో వేల కోట్ల రూపాయలు ఎందుకు మూలుగుతున్నాయని ఆయన ప్రశ్నించారు.

ప్రజా జవాబుదారీతనం లేని ప్రభుత్వ వ్యవస్థనా? విరాళాల దోపిడీకి ఒక రామమందిర ట్రస్ట్ సరిపోలేదా అన్నట్లుగా ఉంది! గుర్తుంచుకోండి మోదీ, మీరే ్రావీ జూా=జుూ నిధిని, రామమందిర ట్రస్ట్‌ను ప్రకటించారు. మీ పర్యవేక్షణలోనే రెండింటికీ విరాళాలు అందుతున్నాయి!" అని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి ్రావీ జూా=జుూ నిధిలో రూ. 8,452 కోట్ల నిల్వ ఉందని ఖర్గే వెల్లడించారు. ఈ క్రమంలోనే నిధికి సంబంధించిన జవాబుదారీ విధానాలపై కూడా ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఇది =ు× (సమాచార హక్కు చట్టం) పరిధిలోకి రాదని, జూా+ ఆడిట్ లేదా పార్లమెంటరీ జవాబుదారీతనానికి లోబడి లేదని ఆయన ఆరోపించారు. 2024-25లో నిధి నిల్వలో చాలా తక్కువ భాగం మాత్రమే ఖర్చయినప్పటికీ, అత్యవసర నిధిలో వేల కోట్లు ఎందుకు పోగుచేస్తున్నారని, దాని వెనుక ఉన్న కారణం ఏంటని ఖర్గే ప్రశ్నించారు.

**నిధుల్లో కేవలం 0.01% మాత్రమే ఖర్చు : ఖర్గే**

"ప్రధానమంత్రి ఈ ట్రస్ట్‌కు చైర్మన్‌గా ఉన్నారు. రక్షణ, హోం, ఆర్థిక శాఖ మంత్రులు దీనికి ట్రస్టీలుగా ఉన్నారు. ఇది జూ= (కార్పొరేట్ సామాజిక బాధ్యత) నిధులు, పన్ను మినహాయింపు పొందే విరాళాలను స్వీకరిస్తుంది. ప్రధానమంత్రి పేరుతో ఉన్న ఈ నిధి సాధారణ ప్రజా పరిశీలన విధానాల పరిధిలోకి ఎందుకు రాకుండా ఉందో వివరించాలి. ప్రధానమంత్రి పేరుతో ఉన్న నిధి సాధారణ ప్రజా పరిశీలన విధానాలకు ఎందుకు అతీతంగా ఉంది? 2024-25 ఆర్థిక సంవత్సరంలో అందుబాటులో ఉన్న నిధుల్లో కేవలం 0.01% మాత్రమే ఖర్చయినప్పుడు, వేల కోట్ల రూపాయల అత్యవసర నిధిని పోగుచేయడంలో ఉన్న ఉద్దేశం ఏంటి?" అని ఖర్గే ప్రశ్నించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు పొదుపు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చిన వడ్డీతో పాటు, స్వదేశీ, విదేశీ విరాళాలు కూడా ఈ నిధికి సమకూరాయని ఖర్గే వెల్లడించారు.

**పీఎం కేర్స్ ఫండ్ ఏంటి?**

కొవిడ్-19 మహమ్మారి వంటి అత్యవసర, క్లిష్ట పరిస్థితులను ఎదుర్కోవడానికి, అలాగే బాధితులకు ఉపశమనం కల్పించడానికి ఒక ప్రత్యేక ప్రజా స్వచ్ఛంద ట్రస్ట్‌గా 'ప్రధానమంత్రి సిటిజన్ అసిస్టెన్స్ అండ్ రిలీఫ్ ఇన్ ఎమర్జెన్సీ సిట్యుయేషన్స్ ఫండ్' (్రావీ జూా=జుూ ఖీబఅఎ) ఏర్పాటు చేశారు. 2020 మార్చి 27న దిల్లీలో 'రిజిస్ట్రేషన్ చట్టం-1908' కింద అధికారికంగా ఈ ట్రస్ట్ నమోదైంది. జాతీయ సంక్షోభ సమయాల్లో విరాళాలను స్వీకరించడానికి, సహాయాన్ని అందించడానికి ఒక కేంద్రీకృత వ్యవస్థగా ఇది పనిచేస్తుంది.


## సీబీఎస్ఈ 3 భాషల విధానం అమలుపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..

సీబీఎస్ఈ పాఠశాలల్లో మూడు భాషల విధానం అమలు తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. జాతీయ విద్యా విధానం (చీజూ 2020) అమలును తాము వ్యతిరేకించడం లేదని, అయితే దీనిని అమలు చేసే క్రమంలో విద్యార్థులపై అనవసర ఒత్తిడి పడకూడదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు ఈ విధానం యొక్క ఆచరణాత్మక అమలుపై మరోసారి సమగ్రంగా అధ్యయనం చేయాలని బోర్డును ఆదేశించింది.

**ఈ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు లేవనెత్తిన ప్రధానాంశాలు:**

ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 10వ తరగతి వచ్చేసరికి మూడో భాషలో కూడా తప్పనిసరిగా బోర్డు పరీక్ష రాయాల్సి రావడం వారిపై అదనపు భారాన్ని మోపడమే అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. అందుకే ప్రస్తుత 6వ తరగతి విద్యార్థులకు ఈ మూడో భాష బోర్డు పరీక్ష నిబంధన నుంచి మినహాయింపు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించింది. అంతేకాకుండా, ఈ విధానాన్ని అసలు 6వ తరగతి నుంచి ప్రారంభించాలా లేక ప్రాథమిక స్థాయిలోనే 3 లేదా 4వ తరగతి నుంచే అమలు చేయాలా అనే విషయాన్ని కూడా పునరాలోచించాలని స్పష్టం చేసింది. పాఠశాలల్లో సరిపడా అర్హత కలిగిన ఉపాధ్యాయుల లభ్యత, పాఠ్యపుస్తకాలు, అవసరమైన మౌలిక వసతుల కల్పనపై స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను రూపొందించాలని అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీని ధర్మాసనం ఆదేశించింది. విద్యార్థులు ఇన్నాళ్లుగా చదువుతున్న విదేశీ భాషల కాంబినేషన్ దెబ్బతినకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపింది.

# దసరాలో లోకల్ సందడి



**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో భారీ ఎన్నికల సమరానికి తెరలేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం అత్యంత వేగంగా అడుగులు వేస్తోంది. బీసీ రిజర్వేషన్ల సమగ్ర అధ్యయనం కోసం వేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చింది. అయితే ఆ నివేదికలో సిఫారసు చేసిన దాని కన్నా ఎక్కువగా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మరోవైపు సెప్టెంబర్ మొదటి వారంలోనే వార్డుల వారీగా తుది ఫొటో ఓటర్ల జాబితాలను ప్రచురించాలని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా ఆదేశించడంతో కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. అంతా అనుకున్నట్లు సాగితే సెప్టెంబర్ చివరి వారం నుంచి అక్టోబర్ నెలల మధ్యలో ఏపీ అంతటా స్థానిక ఎన్నికల హడావుడి రావడం ఖాయంగా కనిపిస్తోంది.ఈసారి ఎన్నికల నిర్వహణలో అత్యంత ఆసక్తికరమైన అంశం ఓటర్ల జాబితా ఎంపిక. ఓటర్ల జాబితా సవరణ సుదీర్ఘ ప్రక్రియ వల్ల ఎన్నికల నిర్వహణ ఆలస్యం కాకుండా ఉండేందుకు 2025 నాటి స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రాతిపదికన ఎన్నికలకు వెళ్లాలని ఎస్ఈసీ వ్యూహాత్మకంగా నిర్ణయించింది. పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ, సవరణలతో పాటు ఇప్పటికే బీసీ డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదిక ను మించి దాదాపు 34% వరకు బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ సాంకేతిక, పరిపాలనా ముందడుగులు పరిశీలిస్తే ఎన్నికలను మళ్లీ వాయిదా వేసే ఉద్దేశంలో ప్రభుత్వం లేదని స్పష్టమవుతోంది.కూటమి ప్రభుత్వానికి ఈ స్థానిక ఎన్నికలు తమ రెండు సంవత్సరాల పరిపాలనా పనితీరుకు, ప్రజాదరణకు మొదటి అధికారిక టెస్ట్ లాంటివి . సాధారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన భారీ విజయం తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూల వేవ్ ఉండటం సహజం. మరోవైపు, పరాజయం నుంచి బయటపడే ప్రయత్నం చేస్తున్న వైఎస్సార్ సీపీకి ఈ స్థానిక సమరం ఊపిరి పీల్చుకునే అత్యంత కీలకమైన వేదిక. ప్రతిపక్ష హోదా కూడా దక్కని స్థితిలో ఉన్న వైసీపీ, స్థానిక సంస్థల ద్వారా క్షేత్రస్థాయి క్యాడర్‌లో మళ్లీ ఉత్సాహం నింపాలని భావిస్తోంది. గత ప్రభుత్వంలో క్షేత్రస్థాయిలో ఉన్న స్థానిక ప్రజాప్రతినిధుల బలంతో పాటు,వైసీపీ శ్రేణులు కనీసం వార్డు, పంచాయతీ స్థాయిలో పట్టు నిలుపుకోగలిగితే పార్టీకి కొత్త పునాది లభిస్తుంది. అందువల్లే, ప్రభుత్వం ఎంత వేగంగా ఎన్నికలకు వెళ్లినా వైసీపీ కూడా వెనకడుగు వేయకుండా పోరుకు సిద్ధమవుతోంది.ఎన్నికల వ్యూహాల పరంగా చూస్తే.. స్థానిక పోరులో పార్టీ గుర్తుపై జరిగే మున్సిపాలిటీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ పోల్స్ ఒకెత్తయితే, పార్టీ గుర్తులేని ఎన్నికలు మరొకెత్తు. పంచాయతీ ఎన్నికల్లో గ్రామాల్లో ఉండే పాత కక్షలు, వర్గపోరు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ రకమైన రాజకీయ సమీకరణాల్లో అధికార కూటమి మధ్య సీట్ల సర్దుబాటు కొన్ని చోట్ల క్షేత్రస్థాయిలో నాయకుల మధ్య సమన్వయ పరీక్షగా మారే ప్రమాదం కూడా ఉంది. దీన్ని వైకాపా తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేసే అవకాశం లేకపోలేదు. సెప్టెంబర్, అక్టోబర్ నెలలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పూర్తి రాజకీయ వేడిని నింపబోతున్నాయి. పొలిటికల్ అట్మాస్ఫియర్ అంతా గ్రామ సర్పంచ్ నుండి మున్సిపల్ ఛైర్మన్ల దాకా ఆశావాహుల హడావుడితో మారబోతోంది. ఒకవైపు ప్రభుత్వం తన ఆధిపత్యాన్ని దిగువ స్థాయి దాకా విస్తరించాలని భావిస్తుంటే, మరోవైపు ఉనికి చాటుకోవడానికి వైసీపీ పోరాడుతోంది. కాబట్టి రాబోయే రెండు నెలలు ఏపీ వ్యాప్తంగా సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యల చుట్టూ తిరిగే ఓట్ల పోరాటం అత్యంత ఉత్కంఠభరితంగా సాగడం ఖాయం

# నిన్న నల్గోండ... ఇవాళ వరంగల్... కాంగ్రెస్‌లో కల్లోలం




**హైదరాబాద్ :** లంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాం శమయ్యాయి. అధికార కాంగ్రెస్‌లో అంతర్గత ముసలం రోజు రోజుకూ ముదురుతోంది. ఒకవైపు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత ప్రభుత్వంపైనే విమర్శలు చేస్తున్నారు. మొన్నటి వరకు మంత్రి పదవి కోసం ప్రయత్నించాడు. విఫలం కావడంతో తిరుగుబాట పట్టారు. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా పరకాల జరిగిన బహిరంగ సభలో చేసిన వ్యాఖ్యలు మరోమారు చర్చనీయాంశమయ్యాయి. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించాయి. ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డినే వచ్చే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేయించాలని, ఆయనను ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. ఇవి తన మంత్రివర్గ సహచరురాలు కొండా సురేఖకు షాక్ ఇచ్చాయి. పరకాల సీటు తన కూతురుకు ఇప్పించాలని మంత్రి కంటున్న కలలు కల్లలయ్యాయి.ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొండా సురేఖకు, ఇతర ఎమ్మెల్యేలకు మధ్య సఖ్యత కొరవడింది. కొండాపై ఇటీవలే ఉమ్మడి జిల్లా నేతలు సీఎంకు, పీసీసీ చీఫ్‌కు ఫిర్యాదు చేశారు. కొండా మురళి అరాచకాలనూ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో పరకాల సభలో రేవంత్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కృషిని ప్రశంసించారు. ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన పనులను గుర్తు చేస్తూ, వచ్చే ఎన్నికల్లో కూడా ఆయననే గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఇది సాధారణ ప్రోత్సాహం కాకుండా, స్పష్టమైన రాజకీయ సంకేతం. ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నా, సీఎం స్థాయిలో ఇలా పేరు తీసుకుని మాట్లాడటం అరుదు. దీంతో పరకాల సీటుపై రేవూరి ప్రకాశ్‌రెడ్డికి అధికార పార్టీలో బలమైన మద్దతు ఉన్నట్లు స్పష్టమైంది.మంత్రి కొండా సురేఖ, ఆమె భర్త కొండా మురళి గత కొన్ని నెలలుగా తమ కుమార్తె సుష్మితను పరకాల నుంచి బరిలోకి దించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కుటుంబం పరకాలను తమ రాజకీయ కంచుకోటగా భావిస్తూ, సుష్మితను తదుపరి తరం నాయకురాలిగా నిలబెట్టాలని చూస్తున్నారు. గతంలో కూడా సురేఖ పరకాల నుంచి పోటీ చేసిన నేపథ్యం ఉంది. కానీ సీఎం నేరుగా ప్రస్తుత ఎమ్మెల్యే పేరు చెప్పి మద్దతు తెలపడంతో కొండా కుటుంబం ఆశలు ఆవిరయ్యాయి. మరో ఆసక్తికర అంశం ఏమిటంటే, సీఎం ఉమ్మడి వరంగల్ పర్యటనలో కొండా సురేఖ?మురళి దంపతులు హాజరు కాలేదు. మేడారం నుంచి పరకాల వరకు జరిగిన కార్యక్రమాల్లో వారు కనిపించకపోవడం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత సమతుల్యతను సూచిస్తోంది. సీఎం స్థానిక ఎమ్మెల్యేలకు ప్రాధాన్యం ఇస్తూ, కుటుంబ రాజకీయాలకు దూరంగా ఉండాలనే సందేశం ఇచ్చినట్లు కొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పరకాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డి బలమైన స్థానిక నాయకుడిగా ఉన్నారు. ఆయనను కొనసాగించడం ద్వారా పార్టీలో స్థిరత్వం కాపాడుకోవాలని సీఎం భావించి ఉండవచ్చు. అయితే ఎన్నికలకు ఇంకా సమయం ఉంది. టిక్కెట్ పంపిణీ అధికారికంగా జరగాల్సి ఉంది. కొండా కుటుంబం ఇప్పుడు ఎలా స్పందిస్తుందో, సుష్మిత ఏమి చేస్తారో చూడాలి. పార్టీలోని ఇతర నాయకులు కూడా ఈ సంకేతాన్ని గమనిస్తూ ఉంటారు.మొత్తంగా చూస్తే పరకాల సభ ద్వారా కొండా కుటుంబం పెద్ద అండ కోల్పోయినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటికే సురేఖ పనితీరుపై సీఎం అసంతృప్తిగా ఉన్నారు. ఆమెకే వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇస్తారా లేదా అన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు ఆమెతోపాటు ఆమె కుటుంబానికి షాక్ ఇచ్చారు. సీఎం స్పష్టమైన నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తోంది.

# రాష్ట్రాల జల వివాదాలకు చర్చలే శరణ్యం

**-మొదటిపేజీ తరువాయి**
కేరళ వి.డి.సతీశన్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**కృష్ణా జలాల వాడకానికి అనుమతించాలి: కర్ణాటక సీఎం**

బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 2013లో కృష్ణా జలాల పంపిణీపై తీర్పును ప్రకటించగా, ఇంకా ఆ తీర్పును నోటిఫై చేయలేదని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. 10 నిమిషాల్లో జరగాల్సిన పని 13 ఏళ్లు గడిచినా పరిష్కారం కాలేదని, ట్రిబ్యునల్ తీర్పును నొటిఫై చేయకపోయినా..ఆ తీర్పులో జరిపిన కేటాయింపుల ఆధారంగా కృష్ణా జలాలను వాడుకోవడానికి అనుమతించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నీటి కేటాయింపులు లేకుండా తెలంగాణ నిర్మిస్తున్న పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును అడ్డుకోవాలని ఆయన కోరగా చర్చలతో ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలని అమిత్‌షా సూచించారు.



**పోలవరం నుంచే గోదావరి--కావేరి అనుసంధానం**

పోలవరం ప్రాజెక్టు నుంచే గోదావరి--కావేరి అనుసంధానం చేపట్టాలని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు వివాదాన్ని పరిష్కరించుకోవాలని కేంద్ర మంత్రి అమిత్ షా సూచించగా అన్ని ప్రాజెక్టులపై చర్చించి ఏకాభిప్రాయానికి వద్దామని చంద్రబాబు సూచించారు. పాలమూరు--రంగారెడ్డి, తుమ్మిడిహెట్టి, గోదావరి--కావేరి అనుసంధానం ప్రాజెక్టులతోపాటు బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును నోటిఫై చేసే అంశంపై సెప్టెంబర్‌లో ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర సీఎంలతో సమావేశం నిర్వహిస్తామని ఈ సందర్భంగా అమిత్ షా ప్రకటించారు. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

**ఏపీ--తెలంగాణ విభజన అంశాలపై..**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న ఆస్తులు, అప్పుల విభజన, ఇతర పెండింగ్ సమస్యలను కేంద్ర హోంశాఖ సంప్రదింపులతో త్వరలోనే పరిష్కరించుకోవడానికి రెండు రాష్ట్రాల ప్రతినిధులు సమ్మతించారు.

# కాసులు కురిపిస్తున్న బోడె కాకరకాయలు

**అదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లాలో బోడకాకర ఈ సీజన్‌లో మార్కెట్లో ఎక్కడ చూసినా కనిపిస్తోంది. రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌పై అమ్మకాలు చేస్తున్నారు. జిల్లాలోని భీంపూర్, జైనథ్, బేల, తలమడుగు, తాంసి, ఆదిలాబాద్ రూరల్ , మండలాల్లోని పలు అటవీ ప్రాంతాల్లో ఉట్నూర్ ఏజెన్స్ ప్రాంతంలో, అటూ కవ్వాల్ అభయారణ్యం అటవీ ప్రాంతాల్లో బోడ కాకర కాయలు విరివిగా దొరుకుతాయి. పక్కనున్న మహారాష్ట్ర సరిహద్దులోని మాండ్వి, కిన్వట్, బోరీ, పాంద్రకవడ, ఘాటంజి తదితర ప్రాంతాల్లోను ఎక్కువగా దొరుకుతాయి. ఇక్కడి ప్రాంతవాసులు సైతం ఆదిలాబాద్‌కు తీసుకొచ్చి మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నారు. ఇవి కేవలం అటవీ ప్రాంతంలోనే కాదు దట్టమైన పొదల్లో, చెట్లకు అల్లుకొని ఉన్న తీగల్లోను ఈ బోడ కాకరకాయ పెరుగుతుంది. జూలై నుంచి ఆగస్టు, సెప్టెంబర్ నెల వరకు మాత్రమే ఇవి కాస్తాయి. బోడకాకర కాయలు సహజంగా లభిస్తాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో బోడ కాకరలు ఎక్కువగా దొరుకుతున్నాయి. ఆదిలాబాద్ రైతు బజార్‌తోపాటు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్‌లపై అమ్మకాలు చేస్తున్నారు. అమ్మకాలు చేసే వారు ఎక్కువగా అడవుల్లో బుర్క పిట్టలు, ఇతర అడవి ప్రాంతాల వనరులపై ఆధారపడి జీవిస్తుంటారు. ఈ సీజన్‌లో మాత్రం బోడకాకరలను ఎక్కువగా వీరే తీసుకొస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ మార్కెట్‌లో బోడకాకర కిలో రూ.200 ధర పలుకుతోంది. ఒక్క రోజు ఒక్కొక్కరు చొప్పున సుమారు వెయ్యి, నుంచి 2వేల వరకు అమ్మకాలు చేసి ఉపాధి పొందుతున్నారు. బోడకాకరను తెంపడం కొంచెం కష్టంగా ఉంటుంది. ఉదయం వేకువ జామున అడవుల్లోకి వెళ్ళి చెట్ల పొదల్లో విష కీటకాల నుంచి తమను తాము రక్షించుకుంటూ ఈ బోడ కాకరలను సేకరిస్తున్నామని రాథోడ్ వివరించారు. జిల్లాలో ఎక్కువగా అడవుల్లో తమ సామాజిక వర్గానికి చెందిన వారు బోడకాకర సేకరిస్తూ మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ మార్కెట్‌లో రూ.200కేజీ అమ్ముతున్నామన్నారు. వచ్చిన డబ్బులతో తమ కుటుంబం కోసం వివిధ అవసరాల కోసం ఉపయోగిస్తున్నామని, ఈ సీజన్‌లో మాత్రమే సెప్టెంబర్ వరకు దొరుకుతాయని అన్నారు.ప్రస్తుతం శ్రావణమాసం సందర్భంగా ఎక్కువగా అందరు మాంసాహారాన్ని మానేసి



బోడ కాకరను తింటున్నారు. వానాకాలంలో చికెన్, మటన్ కంటే ఔషధ గుణాలున్న బోడ కాకరకాయ తింటే సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం తక్కువ అని డాక్టర్లు సైతం చెబుతుంటారు. చాలామంది శ్రావణమాసంలో మాంసాహారానికి దూరంగా ఉంటారు. ఈ బోడ కాకరకాయను కొన్ని ప్రాంతాల్లో ఆగాకర, బొంత కాకర, అడవి కాకర, వంటి పేర్లతో కూడా పిలుస్తారు. మరాఠీ, హిందీ భాషల్లో ఇక్కడి ప్రాంత వాసులు కర్టులే, కంటోలా అని పిలుస్తారు. సాధారణ కాకరకాయతో పోలిస్తే చిన్నగా, పైభాగంలో ముళ్లలాంటి పొరతో కనిపించే ఈ కూరగాయకు ఈ సీజన్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. రుచి మాత్రమే కాకుండా ఇందులో పలు రకాల పోషకాలు ఉండటం దీని ప్రత్యేకత. బోడ కాకరకాయలో పీచు, విటమిన్ ఏ, విటమిన్ సీ, విటమిన్ కె, పొటాషియం, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు లభిస్తాయి. అంతేకాకుండా యాంటీఆక్సిడెంట్ లక్షణాలు కలిగిన ఫైటోన్యూట్రియెంట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరంలో కణాలను దెబ్బతీసే ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఈ బోడకాకరలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గడానికి పీచు సహాయపడుతుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువును నియంత్రించుకోవాలనుకునేవారు కూడా దీన్ని సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. ఎక్కువ నూనెతో కాకుండా తక్కువ నూనెతో వండితే మరింత ఆరోగ్యకరమైన ఎంపికగా ఉంటుంది. వర్షాకాలంలో లభించే ఈ కూరగాయలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఉండటం వల్ల శరీర రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన పోషకాలను అందించడంలో కూడా తోడ్పడుతుంది. చర్మ ఆరోగ్యానికి ఉపయోగపడే పోషకాలు ఇందులో ఉండటం మరో ప్రయోజనం.బోడ కాకరకాయతో పులుసు, కూర, వేపుడు, పొడి, బిర్యానీ వంటి వంటకాలు చేసుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాల కోసం ఎక్కువ నూనె, ఉప్పు కలపకుండా వండటం మంచిది. మధుమేహం లేదా బీపీకి మందులు వాడుతున్న వారు ఆహారంలో మార్పులు చేసే ముందు వైద్యుల సలహా తీసుకోవాలి. సరైన ఆహారం, వ్యాయామం, నిద్రతో పాటు ఇలాంటి సీజనల్ కూరగాయలను మితంగా తీసుకోవడం ఆరోగ్యకరమైన జీవనశైలికి ఉపయోగపడుతుంది.

# పొంగులేటి వ్యాపారాలపై అనేక వివాదాలు

**ఖమ్మం :** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో అత్యంత కీలకమైన పదవిలో ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చుట్టూ ముసురుకుంటున్న వరుస వివాదాలు ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యంత్రాంగానికి పెద్ద పరిపాలనా, రాజకీయ సవాలుగా పరిణమించాయి. ప్రభుత్వంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తారనే పేరున్న పొంగులేటి, శాఖాపరమైన నిర్ణయాల్లో దొర్లిన తప్పిదాలు , వ్యక్తిగత, కుటుంబ వ్యాపార ఆరోపణల కారణంగా నిరంతరం వార్తల్లో నిలుస్తున్నారు. పరిపాలనాపరంగా ఇప్పటికే సవాళ్లు ఎదుర్కొంటున్న వేళ, స్వయంగా కీలక మంత్రి వివాదాల్లో చిక్కుకోవడం ప్రభుత్వాన్ని ప్రతిపక్షాల దాడికి సులభమైన లక్ష్యంగా మారుస్తోంది.సమస్యల్లో అత్యంత తీవ్రమైనది రిజిస్ట్రేషన్ల చట్టం సెక్షన్ 22-ఎ వివాదం. హైదరాబాద్ పరిసర జిల్లాలైన మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డిల్లో పదిలక్షలకు పైగా ప్రైవేటు ఆస్తులు, అపార్ట్‌మెంట్లు అధికారులు రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలోకి చేర్చడంతో ప్రజల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. సాధారణంగా రెవెన్యూ శాఖలోని సమస్యలను పరిష్కరించి పౌరులకు ఉపశమనం అందించాల్సి ఉండగా, ఈ కొత్త 22-ఎ ల్యాండ్ లాకింగ్ సమస్య దశాబ్దాల తరబడి ఉన్న ఇళ్లను కూడా వివాదంలోకి నెట్టింది. తీవ్ర నిరసనల అనంతరం మంత్రి పొంగులేటి బహిరంగ క్షమాపణలు చెప్పి, అధికారులపై తప్పు తోసేసి, టోల్‌ఫ్రీ నంబర్లు పెట్టినా.. నాటకీయమైన ఈ పరిణామాలు రేవంత్ ప్రభుత్వంపై పట్టణ మధ్యతరగతికి ఉన్న నమ్మకాన్ని దెబ్బతీశాయి.పరిపాలనాపరమైన వైఫల్యాలకు తోడు ఆయన కుటుంబానికి చెందిన వ్యాపారాలు, లీగల్ సమస్యలు కాంగ్రెస్ సర్కార్‌కు మరింత ఇబ్బందికరంగా మారాయి. ఆయన కుమారుడు హర్షా రెడ్డికి సంబంధించిన కోట్లాది రూపాయల లగ్జరీ వాచీల స్మగ్లింగ్, హవాలా మరియు క్రిప్టోకరెన్సీ చెల్లింపుల ఆరోపణల నేపథ్యంలో కేంద్ర దర్యాప్తు సంస్థలైన



ఈడీ, డీఆర్ఐ ఆయన ఇళ్లు, కార్యాలయాల్లో వరుస సోదాలు నిర్వహించడం రాజకీయ కలకలం రేపింది. ఈ కేసుల దర్యాప్తు రేవంత్ ప్రభుత్వంపై అవినీతి ముద్ర పడేందుకు దోహదపడుతుందనే అభిప్రాయం కేడర్‌లో నెలకొంది. మరో ప్రధాన ఆరోపణ పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ప్రాజెక్టులు, అలాగే మౌలిక వసతుల కాంట్రాక్టుల కేటాయింపు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టులు, పెద్ద కాంట్రాక్టుల ప్రక్రియలో రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌కు అధిక ప్రాధాన్యత దక్కుతోందని, ప్రైవేటు ఆస్తి అభివృద్ధి వ్యాపార సంస్థలతో పొంగులేటికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ప్రతిపక్షాలు బీఆర్ఎస్, బీజేపీ ఘాటు విమర్శలు చేస్తున్నాయి. కీలక మంత్రి వద్ద అధికారం ఉండటం వల్ల సొంత వ్యాపారాలకు లబ్ధి చేకూరుతోందనే ఆరోపణ ప్రతిపక్షాలకు విమర్శల అస్త్రంగా మారింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా ఇది మింగుడుపడని పరిణామంగా మారినట్లు సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఒకవైపు ప్రజాపాలన పేరుతో మెరుగైన ఇమేజ్ సాధించడానికి సీఎం ప్రయత్నిస్తుంటే, మరోవైపు రెవెన్యూలోని 22-ఎ గందరగోళం, ఈడీ, డీఆర్ఐ దాడులు, కేబినెట్ సహచరుల అసంతృప్తి వల్ల ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతింటోందనే ఆగ్రహం సీఎం స్థాయిలో ఉందనే ప్రచారం నడుస్తోంది. పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన శాఖలోని 22-ఎ సమస్యను ఎంత వేగంగా, పారదర్శకంగా పరిష్కరిస్తారనేది ఆయన రాజకీయ భవితవ్యానికే కాదు, మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వ రేటింగ్‌కు అత్యంత ముఖ్యం.

## సెప్టెంబరు 15 నాటికి పూర్తయ్యేలా కసరత్తు

**-మొదటిపేజీ తరువాయి**
వద్దకు వెళ్తుంది. మంత్రి ఆమోదించాక లబ్ధిదారుల పేర్లను అధికారికంగా ప్రకటిస్తారు. ఈ ప్రక్రియ అంతా సెప్టెంబరు 15 నాటికి పూర్తయ్యేలా కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.10,400 కోట్లను కేటాయించింది. ఇందులో 1.80 లక్షల ఇళ్లకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున రూ.9 వేల కోట్లను, రూఫ్? ఆధునికీకరణలో భాగంగా 70 వేల ఇళ్లకు రూ.2 లక్షల చొప్పున రూ.1,400 కోట్లను అందించనుంది.

**ఈసారి మొదడి విడతలోనే రూ.లక్ష రుణం**

మహిళా సంఘాల ద్వారా రూ.లక్షలను నాలుగు దశలో ఇవ్వనుంది. పునాది దశ దాటిన తర్వాత మొదటి విడత రూ.లక్షను అందిస్తారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో భాగంగా చాలామంది పేదలు పునాది వరకు ఇళ్లను నిర్మించుకోవడంలో ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు. ఈసారి ఆ పరిస్థితి తలెత్తకుండా మహిళా సంఘాల ద్వారా లబ్ధిదారులకు రూ.లక్ష రుణం ముందే ఇచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పునాది దశ దాటిన తర్వాత సర్కార్? నుంచి జమయ్యే రూ.లక్షను లబ్ధిదారులు మహిళా సంఘానికి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.


**ఇందిరమ్మ అర్హుల జాబితా ప్రకటన**

మరోవైపు హైదరాబాద్ కోర్ అర్బన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లను ఈనెల 27 నుంచి కేటాయించనున్నారు. 27 నుంచి 31 వరకు రోజుకు 4 నియోజకవర్గాల్లో పూర్తి పారదర్శకంగా లాటరీ నిర్వహించనున్నట్లు హౌసింగ్? బోర్డు వైస్? ఛైర్మన్? వీపీ గౌతమ్? పేర్కొన్నారు. క్యూర్? పరిధిలోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 7 వేల 340 ఎల్?ఐజీ ఫ్లాట్లకు 60 వేల 14 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే ప్రస్తుతం ఓఆర్?ఆర్? లోపల సొంత ఇళ్లు లేదా ప్లాటు ఉన్నాయా అనే విషయాలను 360 డిగ్రీల పరిశీలన జరుగుతోంది. అది పూర్తి చేసి రేపు సాయంత్రం అర్హుల ప్రాథమిక జాబితా ప్రకటించనున్నారు. ఆగస్టు 21న సాయంత్రం నుంచి మీసేవ పోర్టల్ లేదా హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్ ద్వారా అర్హుల జాబితా అందుబాటులో ఉంటుందని గౌతమ్ వెల్లడించారు. జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 23వ తేదీ సాయంత్రంలోపు తెలపవచ్చన్నారు. అభ్యంతరాలను పరిశీలించి అర్హుల తుది జాబితాను ఈ నెల 25న ప్రకటిస్తారు.

## ఉచిత పథకాలపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం..

**-మొదటిపేజీ తరువాయి**
వల్ల ఇతర అత్యవసర రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోందని వ్యాఖ్యానించింది. నీటిపారుదల, ఇతర ప్రాజెక్టుల కోసం నిర్బంధంగా భూములిచ్చిన బాధితులకు ఏళ్లకు ఏళ్లు పరిహారం చెల్లించకుండా బకాయిలు పెట్టడంపై కోర్టు నిలదీసింది. భూబాధితులకు పరిహారం ఇవ్వడం ప్రభుత్వ చట్టబద్ధమైన బాధ్యత కాదా? అని ప్రశ్నించింది. అలాగే, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు అందాల్సిన పెన్షన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సమయానికి చెల్లించలేక పోవడంతో వారు న్యాయం కోసం కోర్టుల చుట్టూ తిరిగే పరిస్థితి వస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజాధనాన్ని ఈ విధంగా వాడటానికి బదులు భూబాధితులకు సకాలంలో పరిహారం ఇచ్చి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే అసలు ఇటువంటి పథకాల అవసరమే ప్రజలకు ఉండదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వ రంగ సంస్థలను లాభాల బాట పట్టించి, ఆ ఆదాయంతో సంక్షేమం చేపట్టవచ్చని సూచిస్తూ, సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## టూరిస్ట్ హబ్‌లుగా తెలంగాణ బౌద్ధస్థూపాలు




**-మొదటిపేజీ తరువాయి**
పొందాయి. ఆగ్నేయాసియా దేశాలు రాష్ట్రంలోని బౌద్ధ చారిత్రక ప్రదేశాల పట్ల మంచి ఆసక్తిని కనబరుస్తున్నాయి. వాటి అభివృద్ధికి వివిధ దేశాలూ తోడ్పాటును కూడా అందిస్తున్నాయి. నల్గొండ జిల్లాలోని నాగార్జుసాగర్ బుద్ధవనం ఆసియాలోనే అతిపెద్ద బౌద్ధ థీమ్ పార్కుగా గుర్తింపు పొందింది. ఇక్కడ స్తూపాలు, మహాస్తూప ప్రతిరూపాలు, ధ్యానవనం ఉన్నాయి.

**శ్రీలంక ప్రభుత్వ సహకారం**

ఆచార్య నాగార్జునుని కాలం నుంచే శ్రీలంక-తెలంగాణ మధ్య మంచి ఆధ్యాత్మిక అనుబంధం ఉంది. ఈ నేపథ్యంలో శ్రీలంక ప్రభుత్వంతో పాటు అక్కడ బౌద్ధులు బుద్ధవనంపై ప్రత్యేకమైన మక్కువ కనబరుస్తున్నారు. శ్రీలంక ప్రభుత్వం బుద్ధవనంలో 27 అడుగుల ప్రసిద్ధ అవుకన బుద్ధ విగ్రహం ప్రతిరూపాన్ని, ధర్మ గంటను కానుకగా అందించిన విషయం తెలిసిందే. బుద్ధవనంలో సింహళ విహార్ నిర్మాణానికి శ్రీలంక దేశం ఎంతగానో సహకరిస్తోంది. సూర్యాపేట జిల్లా ఫణిగిరిలో ఇటీవల జరిపిన తవ్వకాల్లో అరుదైన తోరణాలు, ఆచార్య నాగార్జున ఆచారాల ఆధారాలు, సున్నపురాయి విగ్రహాలు వెలుగు చూశాయి. పెద్దపల్లి సమీపంలోని ధూళికట్టలో శాతవాహనుల పరిపాలన కాలం నాటి పురాతన బౌద్ధ స్తూపం ఉంది. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, సంగారెడ్డి జిల్లా కొండాపూర్‌లో రాతితో నిర్మించిన స్తూపాలు, బౌద్ధ విహారాల అవశేషాలు టూరిస్టులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి.

**ఆగ్నేయాసియా దేశాల మక్కువ**

ఆగ్నేయాసియా నుంచి వచ్చే థేరవాద బౌద్ధ యాత్రికులకు తెలంగాణ ప్రధాన కేంద్రంగా మారేందుకు ఉన్న అవకాశాన్ని తెలంగాణ పర్యాటశాఖ వినియోగించుకోవాలని చూస్తోంది. థాయిలాండ్ టూరిస్టు సంస్థలు తెలంగాణతో కలిసి ఉమ్మడి టూర్ ప్యాకేజీలు, సాంస్కృతిక మార్పిడి కార్యక్రమాలు చేపట్టేందుకు ఆసక్తితో ఉన్నాయని టూరిజం కార్పొరేషన్ అధికారులు వివరించారు.

**నాగార్జునకొండ, ధూళికట్ట**

జైకా లాంటి జపాన్ సంస్థలు, జపనీస్ బౌద్ధవిహారాలు మన దేశంలో బౌద్ధ హెరిటేజ్ కారిడార్లలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాయి. జపాన్ బౌద్ధ పర్యాటకులను ఆకర్షించేందుకు మెడిటేషన్ కేంద్రాలు ఉపయోగపడనున్నాయి. ప్రాచీన చైనా యాత్రికుడు హుయాన్?త్సాంగ్ తన రచనల్లో తెలంగాణలోని నాగార్జునకొండ, ధూళికట్ట పరిసరాలను ప్రత్యేకంగా పేర్కొన్నారు. చైనాలోని మహాయాన బౌద్ధులకు నాగార్జునాచార్యుల సిద్ధాంతాలు శ్రేష్ఠమైనవి కావడంతో చైనా యాత్రికులకు బుద్ధవనం గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా మారనుంది.

**బౌద్ధులను ఆకట్టుకునేలా**

హుస్సేన్‌సాగర్‌లో జిబ్రాల్టర్ రాక్‌పై 58 అడుగుల ప్రతిమ ప్రపంచంలోనే అతిపెద్ద ఏకశిలా బుద్ధ విగ్రహాల్లో ఒకటిగా ప్రఖ్యాతి పొందింది. తెలంగాణ పురావస్తు శాఖ మ్యూజియంలో బౌద్ధ గ్యాలరీ ప్రత్యేకంగా ఉంది. ఇక్కడ శాతవాహన, ఇక్ష్వాకుల కాలం నాటి బౌద్ధ శిల్పాలు, శాసనాలు, నాణేలు ఉన్నాయి. ఫణిగిరి, అమరావతి తవ్వకాల్లో దొరికిన పవిత్ర ధాతువులు బౌద్ధ అవశేషాలు, ధాతు పేటికలు ఈ మ్యూజియంలో భద్రంగా ఉన్నాయి. ప్రపంచంలోని బౌద్ధులను ఆకట్టుకునేలా ఉన్న అవకాశాల సద్వినియోగం ద్వారా బౌద్ధ పర్యాటకాన్ని అభివృద్ధి చేయనున్నట్లు పర్యాటకశాఖ ఉన్నతాధికారులు తెలిపారు. శంషాబాద్ ఎయిర్?పోర్ట్? నుంచి కొలంబో, బ్యాంకాక్, టోక్యో సహా ఇతర నగరాలకు నేరుగా విమాన రాకపోకలను మరింత విస్తరిస్తే పర్యాటకులను ఆకట్టుకోవచ్చని భావిస్తున్నారు.

నవగీతం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
21 ఆగస్టు 2026

సంపాదకీయం

# మక్కా ఒప్పందం ముంచుతుందా...

పాకిస్తాన్ గత వారం సౌదీ అరేబియా, తుర్కియేలతో కలిసి ఒక కొత్త భద్రతా ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పందాన్ని 'మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్' అని పిలుస్తున్నారు. ఒప్పందం, మిడిల్ ఈస్ట్‌లో రూపుదిద్దుకుంటున్న కొత్త భద్రతా వ్యవస్థలో పాకిస్తాన్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. అలాగే ఆ ప్రాంతంలో దాని వ్యూహాత్మక ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.పాకిస్తాన్, సౌదీ అరేబియాల మధ్య ద్వైపాక్షిక రక్షణ ఒప్పందం కుదిరిన ఏడాదిలోపే ఈ మక్కా ఒప్పందం రూపుదిద్దుకుంది. భవిష్యత్తులో మరికొన్ని దేశాలు కూడా ఈ రక్షణ కూటమిలో చేరే అవకాశం ఉందని చెబుతున్నారు.ఇది కచ్చితంగా పాకిస్తాన్‌కు కలిసివచ్చే అంశమే. భారత్‌పై సాధించిన పెద్ద దౌత్య విజయంగా దీన్ని చూపించుకోవడానికి పాకిస్తాన్ శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తుంది. అయినప్పటికీ, భారత్‌కు వ్యతిరేకంగా జరిగే ఏ ఉమ్మడి సైనిక చర్యలోనైనా పాల్గొనే ఉద్దేశం తుర్కియే, సౌదీ అరేబియాలకు ఉందని నేను అనుకోను. ఈ ఒప్పందంలో చేరడానికి ఆ రెండు దేశాలకు సొంత కారణాలు, వేర్వేరు ప్రయోజనాలు ఉన్నాయి" అని శ్యామ్ సరన్ అంటున్నారు."తుర్కియేతో పాకిస్తాన్ సంబంధాల కంటే, చైనాతో దాని సైనిక కూటమే భారత్‌కు అత్యంత ప్రమాదకరమైనదని నా ఉద్దేశం. దీనితో పాటు మనం ఆందోళన చెందాల్సిన మరో విషయం ఏంటంటే... అమెరికా మళ్లీ పాకిస్తాన్‌తో సన్నిహిత సైనిక సంబంధాలను ప్రారంభించడం. అమెరికా, చైనా రెండింటి మద్దతు మళ్లీ పాకిస్తాన్‌కు లభించడం అనేది మక్కా ఒప్పందం కంటే భారత్‌కు అత్యంత ఆందోళన కలిగించే అంశం" అని శ్యామ్ సరన్ విశ్లేషించారు.మక్కా ఒప్పందం వల్ల మధ్య ప్రాచ్యంలో ముస్లిం మెజారిటీ దేశమైన పాకిస్తాన్ ప్రభావం పెరుగుతుందని ఆగస్టు 12న ఫారిన్ పాలసీ అనే మ్యాగజీన్‌లో ప్రచురితమైన ఒక వ్యాసంలో థింక్ ట్యాంక్ 'అట్లాంటిక్ కౌన్సిల్' సౌత్ ఏషియా సీనియర్ ఫెలో మైకేల్ కుగెల్‌మన్ రాశారు."తమ దేశాన్ని ఒక బాధ్యతారాహిత్యమైన లేదా అస్థిరమైన భాగస్వామిగా కాకుండా, ప్రపంచస్థాయి శక్తిగా చూపించుకోవాలని పాకిస్తాన్ నాయకులు కోరుకుంటున్నారు. కాబట్టి ఇది వారికి చాలా ముఖ్యం. పైగా పాకిస్తాన్ వ్యూహాత్మక ప్రయోజనాలకు మిడిల్ ఈస్ట్ అత్యంత కీలకమైనది. అక్కడ దానికి ప్రధాన మిత్రదేశాలు ఉన్నాయి. పాకిస్తాన్ దిగుమతి చేసుకునే అధిక శాతం ఇంధనం అక్కడి నుంచే వస్తుంది. అలాగే లక్షల మంది పాకిస్తానీలు అక్కడ ఉపాధి పొందుతున్నారు" అని ఆ వ్యాసంలో కుగెల్‌మన్ పేర్కొన్నారు.అయితే, భారత్ పరంగా చూస్తే, ఈ ఒప్పందం వల్ల పాకిస్తాన్‌కు పెద్దగా ఒరిగేదేమీ ఉండదని ఆయన స్పష్టం చేశారు."సౌదీ అరేబియా, తుర్కియేలతో పాక్ కుదుర్చుకున్న ఈ ఒప్పందం పాకిస్తాన్‌కు తన సరిహద్దు భద్రతా విషయంలో ఉపయోగపడకపోవచ్చు. పాకిస్తాన్ భారత్‌తో గతంలోనూ, అలాగే నిరుడు జరిగిన ఘర్షణలతో సహా అనేక యుద్ధాలు చేసింది. ఇది కాకుండా, ఇప్పుడు అఫ్గానిస్తాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వంతో కూడా తరచుగా సరిహద్దు ఘర్షణలు జరుగుతున్నాయి. కానీ అసలు నిజం ఏమిటంటే, పాకిస్తాన్ మిత్రదేశాలు దాని కోసం నేరుగా యుద్ధంలోకి దిగే అవకాశం లేదు" అని కుగెల్‌మన్ రాశారు.'ఒకవేళ పాకిస్తాన్‌పై భారత్ దాడి చేసినా.. భారత్‌కు వ్యతిరేకంగా సౌదీ అరేబియా ఆయుధాలు చేపడుతుందని అనుకోవడం అసంభవం. ఎందుకంటే, భారత్ కూడా సౌదీకి అత్యంత సన్నిహిత భాగస్వామి. తాలిబాన్ విషయంలోనూ దీని సంకేతాలు ఇప్పటికే కనిపిస్తున్నాయి.గత అక్టోబరులో అఫ్గానిస్తాన్ - పాకిస్తాన్ సరిహద్దుల్లో ఘర్షణలు చెలరేగాయి. సౌదీ అరేబియాతో ద్వైపాక్షిక రక్షణ ఒప్పందం కుదిరిన కొద్దికాలానికే ఈ ఘర్షణలు మొదలయ్యాయి. అయినప్పటికీ, సౌదీ అరేబియా ఆ ఒప్పందాన్ని అమలు చేస్తామని లేదా ఆ ఒప్పందం ప్రకారం ఈ ఘర్షణల్లో జోక్యం చేసుకుంటామని ఎప్పుడూ అనలేదు" అని మైకేల్ కుగెల్‌మన్ వివరించారు.ఇస్లాం పరంగా అత్యంత ప్రాముఖ్యత ఉన్న నగరంలో మూడు ప్రధాన ముస్లిం దేశాలు ఈ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దాంతో ఈ కూటమి భవిష్యత్తులో ఇతర ముస్లిం దేశాలను కూడా తనతో కలుపుకుని ముందుకు వెళ్తుందనే ప్రచారం జరుగుతోంది.ఈ నేపథ్యంలో ఈ కూటమి 'ముస్లిం నేటో' రూపాన్ని సంతరించుకుంటుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ఈజిప్ట్, ఖతర్, అజర్‌బైజాన్, జోర్డాన్, సిరియా దేశాలు భవిష్యత్తులో ఈ కూటమి విస్తరణలో చేరే అవకాశమున్న సహజమైన భాగస్వాములని 'మిడిల్ ఈస్ట్ కౌన్సిల్ ఆన్ గ్లోబల్ అఫైర్స్' సీనియర్ నాన్-రెసిడెంట్ ఫెలో అలీ బాకిర్ అన్నారు.నేటోలో రెండో అతిపెద్ద సైనిక శక్తి ఉన్న దేశం తుర్కియే. ప్రపంచంలోనే ఏకైక ముస్లిం అణుశక్తి దేశం పాకిస్తాన్. ఇక సౌదీ అరేబియా అనేది అపారమైన చమురు, ఆర్థిక బలం, పాశ్చాత్య ఆయుధాలు ఉన్న దేశం. ఈ మూడు శక్తులు ఒకే వేదికపైకి రావడం అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.ఒకవేళ ఏదైనా దాడి జరిగినప్పుడు ఈ కొత్త కూటమి ఎలాంటి ఉమ్మడి చర్యలు తీసుకుంటుందనే దానిపై ఇప్పటికీ ఒక స్పష్టత లేదని 'అట్లాంటిక్ కౌన్సిల్' నాన్-రెసిడెంట్ సీనియర్ ఫెలో డానీ సిట్రినోవిచ్ అన్నారు.'ఈ సైనిక కూటమిలోని దేశాలకు ఒక ఉమ్మడి శత్రువు లేనప్పుడు రక్షణ రంగంలో పరస్పర సహకారం మాత్రమే సాధ్యమవుతుందని, ఉమ్మడి రక్షణ కూటమి సాధ్యం కాదని అన్నారు."సాధారణంగా ఉమ్మడి రక్షణ అనేది అందరికీ ఉన్న ఒకే ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా ఉంటుంది. ఉమ్మడి శత్రువు లేనప్పుడు రక్షణ రంగంలో పరస్పర సహకారం మాత్రమే పెరుగుతుంది. పాకిస్తాన్, తుర్కియే, సౌదీ అరేబియా దేశాలకు వేర్వేరు శత్రువులు ఉన్నారు. అందువల్ల ఈ ఒప్పందం తర్వాత ఆయుధాల తయారీ, వనరుల వినియోగంలో సహకారం పెరగవచ్చు. కానీ ఇది 'ముస్లిం నేటో'గా మాత్రం మారదు.సౌదీ-తుర్కియే-పాకిస్తాన్ రక్షణ ఒప్పందం కేవలం ప్రచారానికే పరిమితం. ఆచరణలో అంతగా ఉపయోగపడదు. పరస్పర రక్షణ ఒప్పందానికి 'ఉమ్మడి శత్రువు' ఉండటమే ప్రాథమిక సూత్రం. కానీ ఇక్కడ అలాంటి శత్రువే లేరు" అని హక్కానీ స్పష్టం చేశారు.తుర్కియే సైనిక పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది. ముఖ్యంగా ఆధునిక డ్రోన్లను తయారు చేసే సామర్థ్యం దానికి ఉంది. కానీ, తన పొరుగున ఉన్న ఇజ్రాయెల్ సైనిక చర్యలపై అది ఆందోళన చెందుతోంది. ఈ మూడు దేశాల ఉమ్మడి భద్రతా ఒప్పందం ఉన్నంత మాత్రాన.. పాకిస్తాన్ వెళ్లి ఇరాన్ లేదా హూతీలపై యుద్ధం చేస్తుందని కానీ, లేదా భవిష్యత్తులో భారత్ - పాకిస్తాన్ యుద్ధం వస్తే తుర్కియే నేరుగా రంగంలోకి దిగుతుందని కానీ అనుకోకూడదు" అని ఆ కథనంలో స్టాన్లీ జోనీ రాశారు.

# వణుకు పుట్టిస్తున్న వైద్య ఖర్చులు



**ముంబై :** ఊహించని వైద్య ఖర్చులు తమకు ఒత్తిడిని కలిగిస్తున్నాయని 94 శాతం మంది భావిస్తున్నారని తాజా అధ్యయనంలో తేలింది. భారత్‌లో ఉద్యోగ భద్రత, ప్రపంచ అస్థిరత, ఇఎంఐల కంటే కూడా పెరుగుతున్న మెడికల్ ఖర్చులే ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తున్నాయని టాటా ఏఐజీకి చెందిన 'ది కార్పొరేట్ హెల్త్ ప్రొటెక్షన్ పల్స్ 2026' అధ్యయనంలో వెల్లడైంది. ఉద్యోగం కోల్పోతే దాదాపు ప్రతి 10 మందిలో ఏడుగురు 6 నెలలు లేదా అంతకంటే తక్కువ కాలం మాత్రమే ఆర్థికంగా నెట్టుకురాగలరు.ప్రొటెక్షన్ గ్యాప్ ? పని చేసే సంస్థ ఇచ్చే బీమాతో పాటు అదనపు ఆరోగ్య బీమా ఉండటం ముఖ్యమని 84 శాతం మంది భావిస్తున్నారు, అయినప్పటికీ దాదాపు సగం మంది ఉద్యోగులు పనిచేసే సంస్థ అందించే గ్రూప్ మెడికల్ కవర్ (జీఎంసీ) కాకుండా వ్యక్తిగత ఆరోగ్య బీమాను కలిగి లేరు. అవగాహన లోపం, తర్వాత కొనుగోలు చేద్దాంలే అనే అలవాటు వ్యక్తిగత ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడానికి ప్రధాన అడ్డంకులుగా నిలుస్తున్నాయి. భారత శ్రామిక శక్తిపై ఆరోగ్య సంరక్షణ మోపుతున్న పెరుగుతున్న ఆర్థిక భారాన్ని కూడా ఈ అధ్యయనం తెలిపింది. ఊహించని వైద్య ఖర్చులు తమకు ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తున్నాయని ఇందులో పాల్గొన్న దాదాపు 94 శాతం మంది (రెస్పాండెంట్లు) తెలిపారు. ఉద్యోగం కోల్పోవడం లేదా కెరీర్ ఆగిపోవడం కంటే పెద్ద ఆందోళనగా మారింది. ఉద్యోగం లేకుండా ఒక ఏడాది కంటే ఎక్కువ రోజులు తాము ఆర్థికంగా నెట్టుకురాగలమని కేవలం 12% మంది మాత్రమే భావిస్తున్నారు. ఉద్యోగం కోల్పోయినప్పుడు దాదాపు ప్రతి 10 మందిలో ఏడుగురు కేవలం ఆరు నెలలు లేదా అంతకంటే తక్కువ కాలం మాత్రమే ఆర్థికంగా నిలదొక్కుకోగలమని చెప్పారు. దీర్ఘకాలం ఆదాయాన్ని కోల్పోవడాన్ని తట్టుకునేందుకు చాలా మంది కార్పొరేట్ ఉద్యోగులు సిద్ధంగా లేరని ఈ ఫలితాలు వెల్లడించాయి.కుటుంబానికి ఆరోగ్య బీమా, ఆసుపత్రి ఖర్చులు, జీవనశైలి వ్యాధులు, మానసిక ఆరోగ్యం, అత్యవసర పరిస్థితుల కోసం పొదుపు లేకపోవడం వంటివి కార్పొరేట్ భారత్‌లో ప్రధాన 5 ఆరోగ్య సంబంధిత ఆందోళనకర అంశాలుగా నిలిచాయి. ఉద్యోగం మారే సమయంలో ఆదాయం కోల్పోవడం, ఇఎంఐలను మించి వైద్య ఖర్చులే అతిపెద్ద ఆర్థిక ఆందోళన అని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. రెస్పాండెంట్లలో ఉద్యోగం మారే సమయంలో అంతరాయం లేని ఆరోగ్య బీమా కవరేజ్ ముఖ్యం అని 88 శాతం మంది భావిస్తున్నప్పటికీ, మెడికల్ కవరేజీ కొనసాగింపును అందించే సొల్యూషన్స్ కేవలం 40% మందికే తెలుసు. అంటే ఉద్యోగ మార్పు ఈ కీలక దశలో బీమా గురించి అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. "కార్పొరేట్ ఉద్యోగులు పని చేసే సంస్థ అందించే ఆరోగ్య బీమాను ఎలా చూస్తున్నారనేది అర్థం చేసుకోవడం. సన్నద్ధతలో ఇప్పటికీ ఉన్న లోటుపాట్లను గుర్తించడం ఈ అధ్యయనం ఉద్దేశ్యం. ఉద్యోగుల శ్రేయస్సుకు గ్రూప్ మెడికల్ కవర్ ముఖ్యమే అయినప్పటికీ, వైద్య అత్యవసర పరిస్థితి లేదా ఉద్యోగ మార్పు సమయంలో తమ కవరేజ్ ఏ మేరకు ఉంటుందో.. అది సరిపోతుందో లేదో చాలా మందికి క్లారిటీ లేదు. వైద్య ఖర్చులు పెరుగుతున్న కొద్దీ, అవగాహన, ఆర్థిక సన్నద్ధత మరింత ముఖ్యం. ఈ విశ్లేషణలు, ఉద్యోగులు తమ ఆరోగ్య రక్షణ అవసరాలపై సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిస్తాయి. ఆర్థికంగా నిలకడైన శ్రామిక శక్తిని నిర్మించడానికి యజమానులు, బీమా సంస్థలు, విధానకర్తల మధ్య మెరుగైన సహకారాన్ని పెంపొందిస్తాయని ఆశిస్తున్నట్లు" టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ రీటైల్ - హెల్త్ అండర్‌రైటింగ్ హెడ్ డాక్టర్ సంతోష్ పురి తెలిపారు.ఉద్యోగం చేసే సంస్థ అందించే గ్రూప్ మెడికల్ కవర్ (జీఎంసీ)ని నిశితంగా పరిశీలిస్తే కొన్ని విషయాలు బయటపడతాయి. కంపెనీ అందించే జీఎంసీతో పాటు అదనపు ఆరోగ్య కవరేజ్ కలిగి ఉండాలని 84% మంది నమ్ముతున్నప్పటికీ, యజమాని అందించే కవర్ కాకుండా దాదాపు సగం మంది (45 శాతం) ఎలాంటి అదనపు హెల్త్ ఇన్సూరెన్స్ కలిగి లేరు. అదనపు ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడానికి అవగాహన లోపం, తర్వాత పాలసీ తీసుకుందామనే వైఖరి ప్రధాన అడ్డంకిగా ఉన్నట్లు వెల్లడైంది. ముఖ్యంగా 28-34 సంవత్సరాల వయస్సు గలవారిలో ఇది ఎక్కువగా ఉంది.ఈ అధ్యయనం ద్వారా ఉద్యోగులు తమ గ్రూప్ మెడికల్ కవరేజ్ (జీఎంసీ) పట్ల సంతృప్తిగా ఉన్నప్పటికీ, ఆ కవరేజ్ ఎంతవరకు సరిపోతుందనే దానిపై వారికి నమ్మకం లేదు. అత్యవసర ఆసుపత్రి చేరిక సమయంలో యజమాని అందించే జీఎంసీ ఒక్కటే సరిపోదని దాదాపు 75 శాతం మంది అంగీకరించారు. కంపెనీ అందించే ఆరోగ్య బీమా పరిధి, పరిమితులపై ఉద్యోగుల అవగాహనలో లోపాలను ఈ సర్వే వెలుగులోకి తెచ్చింది. యజమాని అందించే జీఎంసీ అన్ని ఫీచర్లు, ప్రయోజనాల గురించి తమకు పూర్తిగా తెలుసునని కేవలం 41 శాతం మంది ఉద్యోగులు చెప్పారు. ముంబై, హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్, పుణే, కోల్‌కతా నగరాల్లో 28-55 సంవత్సరాల వయస్సు గల 748 మందికి పైగా కార్పొరేట్ ఉద్యోగులు ఈ సర్వేలో పాల్గొని తమ అభిప్రాయాలు షేర్ చేసుకున్నారు. అదనపు హెల్త్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయడానికి కుటుంబ రక్షణే బలమైన ప్రేరణగా నిలుస్తోంది. టాప్-అప్ ప్లాన్‌ను పరిశీలిస్తున్నప్పుడు తాము చూసే అత్యంత ముఖ్యమైన ఫీచర్లుగా ఎక్కువ బీమా మొత్తం, కుటుంబ సభ్యులకు కవరేజ్, ఉద్యోగం మారే సమయంలో కవరేజ్ కొనసాగింపు ఉండాలని కోరుకుంటున్నట్లు రెస్పాండెంట్లు పేర్కొన్నారు.

# గనులు.. రాష్ట్ర హక్కులు బలి



ఇటీవలే ముగిసిన వర్షాకాల సమావేశాల్లో విపక్షాల గలభా మధ్య కేంద్ర ప్రభుత్వం హడావుడిగా చుట్టబెట్టిన బిల్లుల్లో గనుల చట్టం సవరణకు సంబంధించిన బిల్లు కూడా ఉన్నది. ఈ సవరణను మామూలు సవరణగా చూడటానికి వీల్లేదు. అది రాష్ట్రాల హక్కులపై కేంద్రం పెత్తనం స్థిరపరచడానికి తీసుకువచ్చిందన్నది గమనించాల్సిన విషయం. ఖనిజాలపై పన్నులు, సెస్‌లు విధించాలంటే కేంద్రం నిర్దేశించిన పరిమితులకు లోబడి ఉండాల్సిందే అనే నిబంధన అందులో అత్యంత కీలకమైంది. ఇది కేవలం పరిపాలనా సంబంధమైన మార్పు కాదు. రాష్ట్రాల ఆర్థిక నిర్ణయాధికారంపై ప్రత్యక్ష దాడిగా చూడాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఖనిజ సంపద కలిగిన రాష్ట్రాలు తమ అవసరాలకు అనుగుణంగా ఆదాయ విధానాలు రూపొందించుకునే హక్కు కలిగి ఉండేవి. ఇప్పుడు సవరణ ద్వారా ఆ హక్కును కేంద్రం బలవంతంగా లాగేసుకున్నది. దేశ ఆర్థికాభివృద్ధికి ఖనిజ సంపద మూలం అనేది తెలిసిందే. అయితే ఆ సంపదపై ఎవరు నియంత్రణ కలిగి ఉండాలి? ఎవరు లబ్ధి పొందాలి? అనేది ప్రశ్న. కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను తగ్గిస్తున్నదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో 2026 గనుల చట్ట సవరణ వెనుకగల ఉద్దేశాలు సందేహాస్పదం అవుతున్నాయని చెప్పక తప్పదు. కేంద్రం దీనిని 'ఏకరీతి విధానం', 'పెట్టుబడులకు అనుకూల వాతావరణం' అనే అందమైన ముసుగులు వేసి సమర్థించుకోవడం ఏమాత్రం ఆశ్చర్యం కలిగించడం లేదు. కానీ దీని వెనుకనున్న అసలు ఉద్దేశం ఖనిజ రంగంలో పెద్ద కార్పొరేట్ సంస్థలకు పన్ను భారం తగ్గించడం అనేది స్పష్టమే. రాష్ట్రాలు ఎక్కువ పన్నులు విధిస్తే, కంపెనీలకు లాభాలు తగ్గుతాయి. ఇంతకూ ఈ చట్ట సవరణ అవసరం ఎందుకు వచ్చింది అనేది పరిశీలిస్తే 2024లో సుప్రీంకోర్టు తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు కారణమని తెలుస్తున్నది. రాష్ట్రాలకు గనుల భూమిపై, తవ్వకాలపై పన్నులు వేసే అధికారం ఉన్నదని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆ తీర్పు అధిగమించేందుకు ఇప్పుడు కేంద్రం ఈ చట్ట సవరణ తెచ్చింది. రాష్ట్రాలకు పన్ను విధించే అధికారం లేకుండా చేసి, కార్పొరేట్ కంపెనీల లాభాలను రక్షించేందుకు ఈ సవరణ తెచ్చారనేది నిర్వివాదాంశం. దేశంలోని అపార ఖనిజ సంపద కలిగిన ఒడిశా, జార్ఖండ్ తదితర రాష్ట్రాలు ఆ కారణంగానే ఈ సవరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కేరళ ప్రభుత్వం ఏకంగా న్యాయపోరాటానికి సిద్ధమైనట్టు ప్రకటించింది. గనుల చట్టానికి తెచ్చిన తాజా సవరణ సహకార సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం. కేంద్రం మార్గనిర్దేశకుడిగా ఉండాలి గానీ, నియంత్రణాధికారం మొత్తం తన చేతుల్లోకి తీసుకోవడం సమాఖ్య వ్యవస్థను బలహీనపరుస్తున్నదని చెప్పక తప్పదు. దీనివల్ల ఖనిజ సంపదపై అధికంగా ఆధారపడే రాష్ట్రాలు ఆదాయపరంగా తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. నియంత్రణ కేంద్రం చేతుల్లోకి, లాభాలు కార్పొరేట్ కంపెనీల జేబుల్లోకి పోతాయి. కానీ పర్యావరణ నష్టాలు, భూసేకరణ సమస్యలు, స్థానిక ప్రజల ఉపాధి లోటు వంటి అన్నిరకాల సాధకబాధకాలను రాష్ట్రాలే భరించాలి. ఇదే అసలుసిసలు సమస్య. ఖనిజాలు తవ్వేది రాష్ట్రాల్లోనే కనుక ఆయా ప్రాంతాల ప్రజలే దాని భారం మోయాలి. కానీ ఆ సంపదపై నిర్ణయాధికారం కేంద్రం తన చేతుల్లోకి తీసుకుంటే అది 'సంపద స్థానికం-లాభం బయటి వారికి' అనే వలస పాలన తరహా నమూనాను ఆవిష్కరిస్తుంది. దీనిని అభివృద్ధి అనలేం. ఇది వనరుల పునర్విభజన పేరిట జరిగే దోపిడీ మాత్రమే. ఇంకా ఆందోళన కలిగించే విషయమేందంటే ఈ చట్టం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు నిధులు సమకూర్చుకోవడం భారమైపోతుంది. ఖనిజ ఆదాయం తగ్గితే, విద్య, ఆరోగ్యం, మౌలిక వసతులపై ప్రభావం పడుతుంది. అంటే అంతమంగా కార్పొరేట్ లాభాల కోసం సాధారణ ప్రజల సంక్షేమం బలి అవుతున్నది. రాష్ట్రాల వనరులు రాష్ట్రాలే నియంత్రించాలి అనే సూత్రాన్ని కాపాడకపోతే, సమాఖ్య వ్యవస్థ కేవలం నామమాత్రంగా మిగిలిపోతుంది. రాష్ట్రాల హక్కులను కుదించే ప్రయత్నాలు చివరికి సమాఖ్య వ్యవస్థను బలహీనపరుస్తాయని చెప్పక తప్పదు.

## పిల్లల కోసం...

## ఆంధ్రను మించి తమిళనాడు

**చెన్నై :** ప్పటి వరకు ఇద్దరే ముద్దు అని ప్రకటనలు ఇచ్చిన ప్రభుత్వాలు ఇప్పుడు ఎక్కువ మంది పిల్లల్ని కనండి అని ప్రోత్సహిస్తున్నాయి. మూడో బిడ్డ పుడితే నగదు ప్రోత్సాహకాలు ఇస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇప్పుడు అదే బాటలో వెళ్తున్న తమిళనాడు సీఎం విజయ్ కీలక ప్రకటన చేశారు. తమిళనాడు విజయ ప్రభుత్వం, మూడో బిడ్డ పుట్టినప్పుడు ఇచ్చే ప్రసూతి సెలవును 12 వారాల నుంచి 365 రోజులకు అంటే ఒక ఏడాదికి పెంచింది. రాష్ట్రంలోని మహిళా ఉద్యోగులకు పెద్ద ఉపశమనం కల్పించింది. అసెంబ్లీలో శాఖాపరమైన డిమాండ్లపై జరిగిన చర్చ సందర్భంగా తమిళనాడు మంత్రి డి. శరత్‌కుమార్ ఈ ప్రకటన చేశారు. ఇప్పటివరకు మొదటి ఇద్దరు పిల్లలకు మాత్రమే 365 రోజుల సెలవు ఇచ్చేవారని, మూడో బిడ్డకు ఈ పరిమితి 12 వారాలుగా ఉండేదని, ఇప్పుడు రెండింటినీ సమానం చేశామని ఆయన తెలిపారు.తమిళనాడు అసెంబ్లీలో ఈ నిర్ణయాన్ని ప్రకటిస్తూ, ప్రభుత్వం సామాజిక సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని ఒక మంత్రి తెలిపారు. త్వరలో అధికారిక ప్రభుత్వ ఉత్తర్వు జారీ అవుతాయి. రా.ప్రస్తుత నిబంధనల ప్రకారం, ఇద్దరికంటే తక్కువ మంది పిల్లలు ఉన్న సాధారణ మహిళా ఉద్యోగులు మాత్రమే 365 రోజుల ప్రసూతి సెలవుకు అర్హులు. రాష్ట్ర ప్రభుత్వం గత కొన్నేళ్లుగా ప్రసూతి సెలవు కాలాన్ని క్రమంగా పెంచుతూ వచ్చింది. ప్రారంభంలో ఉన్న 90 రోజుల సెలవును 2011లో ఆరు నెలలకు, ఆ తర్వాత 2016లో తొమ్మిది నెలలకు, జూలై 2021లో పూర్తి 365 రోజులకు (ఒక సంవత్సరం) పెంచారు.సుప్రీంకోర్టు ఆదేశాలు,రాష్ట్ర ప్రభుత్వ సవరణల ప్రకారం, ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలున్న మహిళా ఉద్యోగులకు కేవలం 12 వారాల (84 రోజుల) పూర్తి వేతనంతో కూడిన ప్రసూతి సెలవు మాత్రమే లభించేది. ఇప్పుడు విజయ్ ప్రభుత్వం, మూడో బిడ్డకు కూడా వర్తించే విధంగా ఒక సంవత్సరం ప్రసూతి సెలవును ప్రకటించింది.ఆంధ్రప్రదేశ్ చాలా కాలం నుంచి అనురిస్తున్న జనాభా నియంత్రణ విధానాన్ని భిన్నంగా చంద్రబాబు గతంలోనే వరాలు ప్రకటించారు. జనాభా నియంత్రణ వల్ల భవిష్యత్‌లో దేశం అనేక సమస్యలను ఎదుర్కోబోతోందని అందుకే జనాభా అవసరమని చెప్పుకొస్తున్నారు. పిల్లలను భారంగా కాకుండా సంపదగా భావించాలని సూచించారు. అందుకే ఎక్కువ మంది పిల్లల్ని కనాలంటూ పిలుపునిచ్చారు. దీని కోసం ప్రభుత్వమే ఆర్థిక సాయం చేస్తుందని వెల్లడించారు. మూడో బిడ్డను కంటే 30వేలు నాల్గో బిడ్డను కంటే 40వేలు తల్లుల ఖాతాల్లో వేస్తామని ప్రకటించారు.

నవగీతం తెలుగు దినపత్రిక
శుక్రవారం
21 ఆగస్టు 2026

## తెలంగాణలో సగం ఓట్లు పెండింగ్..
# నాలుగో వంతు మాయం

**హైదరాబాద్ :** తెలంగాణలో ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటరు సవరణ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సాఎఖీ ఓ షాకింగ్ విషయాన్ని బయటపెట్టింది. సాఎఖీ ముసాయిదా ప్రకటనలో ఏకంగా తెలంగాణలో ఇప్పటికే 73లక్షల ఓట్లను లో పెట్టారు. అంటే ఇప్పటికి వీటిని శాశ్వతంగా తొలగించినట్లే. ఈ జాబితాలో జూన్ నాటికి ఉన్న మొత్తం 3కోట్ల 38లక్షల 26వేల ఓటర్లలో 73లక్షల మందిని పర్మనెంట్‌గా తీసేశారంటే.. పోయిన ఓట్లు ఏకంగా 22శాతం. ఇక మిగిలింది.. 2కోట్ల 65లక్షలు మాత్రమే. మరో 93లక్షల ఓట్లను ఇంకా పెండింగ్‌లోనే ఉంచారు. ఇవన్నీ కూడా 2002 ఓటర్ జాబితాతో మ్యాపింగ్ కానివి.. లేదా ఇతర అనామలీస్ అంటే వాళ్లు చెప్పిన వాటికి అక్కడున్న వివరాలకు తేడాలు ఉన్నవి. అంటే డిజిటైజేషన్ అయిపోయిన ఓట్లలో ఇది 35శాతం. జూన్ 2026 నాటికి తెలంగాణలో మొత్తం ఓట్ల సంఖ్య 3,38, 26,244. ఓటర్ల జాబితాలో చాలా అవకతవకలున్నాయి. డూప్లికేట్ ఓటర్లున్నారు. కొంతమంది ఓట్లు మూడు నాలుగు చోట్ల కూడా ఉందనడానికి అనేక ఉదాహరణలున్నాయి. అంతే కాకుండా బయట నుంచి వచ్చిన అక్రమ వలసదారుల ఓట్లను కూడా తొలగించాలన్న ఉద్దేశ్యంతోనే సాఎఖీ నిర్వహించారు. అందుకే ఇందులో చాలా పకడ్బందీ నిబంధనలున్నాయి. 1987 కంటే ముందు పుట్టిన వాళ్లు వాళ్ల జన్మ ధృవీకరణ పత్రం..1987–2004 వరకూ పుట్టినవాళ్లకు వాళ్ల తల్లిదండ్రుల జన్మధృవీకరణ, ఆ తర్వాత జన్మించిన జెన్‌జీలకు వాళ్ల పేరెంట్స్‌తో పాటు..ఓటర్ల జన్మధృవీకరణ తప్పనిసరి చేశారు. అలాగే ఓటు నమోదు చేసుకుంటున్న చోట అక్కడ నివాసానికి సంబంధించిన డాక్యుమెంట్లను పక్కాగా అడిగారు. అవన్నీ అడిగిన తర్వాత చాలా ఓట్లు పోతాయి అనుకున్నారు కానీ.. ఏకంగా 73లక్షల ఓట్లు మాయం అయ్యాయి. ఇది 22శాతం. ఇక్కడితోనే ఆగలేదు.. తెలంగాణలో డిజిటైజేషన్ పూర్తియన ఓట్ల జాబితాలో 2,64,87,213 ఓట్లు ఉన్నాయి. ఇప్పుడు ఇవన్నీ కూడా పర్‌ఫెక్ట్ అని చెప్పడం లేదు ఈసీ. ఎందుకంటే ఇందులో కూడా 92,87,577 ఓట్లను విత్‌హెల్డ్‌లో ఉంచింది. అంటే వీళ్ల వాలిడేషన్ పూర్తికాలేదు. దాదాపు 93లక్షల ఓట్లకు సంబంధించి మ్యాపింగ్‌లో వేరియేషన్స్, అలాగే వీళ్లు సమర్పించిన పత్రాల్లో సాఎఖీ 2002కు సరిపోకపోవడం వంటి కారణాలున్నాయి. డిజిటైజేషన్ పూర్తి అయిన దాంట్లో 35శాతం. ఇందులో ఎంత వరకూ పరిష్కరించి ఓకే చేస్తారో తెలీదు కానీ.. పూర్తిగా తొలగించిన ఓట్లు, సమస్యలు ఉన్న ఓట్లు మొత్తం కలిపి 1,66,26,812. అంటే జూన్ వరకూ ఉన్న మొత్తం సగం. ( 49శాతం)జాబితాలో శాశ్వతంగా




లేకుండా పోయిన మొత్తం ఓట్లలో 43లక్షలు కోర్ అర్బన్ రీజియన్ అజఖీఇ పరిధిలో ఉన్నాయి. అంటే హైదరాబాద్ సహా మూడు జిల్లాలతో కూడా ప్రాతం. రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ కలిపి 43లక్షల ఓట్లు ఇక్కడే పోయాయి. అంతే కాదు.. అభ్యంతరాలు, మ్యాపింగ్ సరిగ్గా అవ్వని ఓట్లు కూడా ఈ మూడు జిల్లాల్లో 39లక్షలు ఉన్నాయి. అంటే తెలంగాణలో పూర్తిగా పోయిన.. పూర్తిగా ఆమోదయోగ్యం కానీ.. కోటీ 60లక్షల ఓట్లలో 83లక్షలు కేవలం మూడు జిల్లాల పరిధిలో ఉన్నాయి.

**కారణాలు ఇవేనా..?**

ఈ స్థాయిలో కోర్ అర్బన్ ప్రాంతంలో ఓట్ల జాబితాలో సమస్యలు ఉండటానికి చాలా కారణాలు కనిపిస్తున్నాయి.

హైదరాబాద్ మెట్రో సిటీ అవ్వడం వల్ల తెలంగాణతో సహా ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చిన వారు... పెద్ద సంఖ్యలో ఉన్నారు. వీరిలో చాలా మంది సాఎఖీ ప్రక్రియ వల్ల తమ ఓట్లను తమ ప్రాంతంలోనే రిజిస్టర్ చేసుకోవాలనుకుంటున్నారు.

ఆంధ్ర ప్రాంతంలో ఉన్నవారికి ఎక్కువ మందికి తెలంగాణ, ఆంధ్ర రెండు చోట్ల ఓట్లు ఉన్నాయి. ఇప్పుడు ఎక్కడైనా ఒక్క ఓటే ఉండే అవకాశం ఉండటంతో వీళ్లలో ఎక్కువ మంది తమ మూలాలు ఉన్న ప్రాంతంలో ఓట్లను ఎంపిక చేసున్నారు.

తెలంగాణలో ఇతర జిల్లాల నుంచి హైదరాబాద్‌కు ఉపాధి కోసం వచ్చిన వాళ్లు కూడా తమ సొంత జిల్లాలో ఓట్లను కాపాడుకునేదుకు హైదరాబాద్‌లో ఓటును వదిలేశారు.

ఇక హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో చాలా మందికి సరైన పత్రాలు లేవు. అందుకే ఓటరు జాబితా రివిజన్‌లో ఎక్కువ మంది తిరిగి పత్రాలు ఇవ్వలేదు.

రాష్ట్రవ్యాప్తంగా 73లక్షల ఓట్లు తొలగిస్తే.. అందులో 19లక్షలు ఒక్క హైదరబాద్ జిల్లాలో ( గ్రేటర్ హైదరాబాద్ కాదు..) ఉన్నాయి. పాతబస్తీ కవర్ అయ్యే హైదరాబాద్‌లో 47లక్షలకు పైగా ఓటర్లున్నారు. అందులో దాదాపు 40శాతం అంటే 19లక్షల మంది తిరిగి రిజిస్టర్ చేసుకోలేదు.

అలాగే ఇప్పుడు జాబితాలో ఉన్న ఓటర్లలో కూడా సమస్యలున్నాయి. వీళ్లంతా కూడా సర్‌లో పత్రాలు సమర్పించలేకపోయారు. పాతబస్తీ ప్రాంతం మొత్తం కవర్ అయ్యే హైదరాబాద్ జిల్లాలో 6,70వేల మందికి అనామలీస్ ఉంటే.. మరో 6లక్షలమందికి మ్యాపింగ్ లేదు.


ఇంకో ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ సాఎఖీ ప్రక్రియ జరుగుతున్నప్పుడే.. కొత్త ఓటర్లు కూడా నమోదు చేసుకున్నారు. వాళ్ల సంఖ్య చేర్చిన తర్వాత కూడా నాలుగో వంతు ఓట్లు పో?యాయి.

# జీవో నెం.97ను వెంటనే రద్దు చేయాలి

### పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు

### ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్





**మంచిర్యాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సాంకేతిక విద్యా సంస్థలపై తీసుకొచ్చిన జీవో నెం.97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పాలిటెక్నిక్ విద్యార్థులు మంచిర్యాల జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడించారు. సాంకేతిక విద్యా మండలి (ఎస్ బిటిఈటి ) ను శక్తి స్కీమ్‌లో విలీనం చేసే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి వామపక్ష విద్యార్థి సంఘాలైన పీడీఎస్‌యూ, యూఎస్ఎఫ్ఐ, ఏఐఎస్‌బీతో పాటు నవతరం స్టూడెంట్ ఫెడరేషన్ (ఎన్ఎస్ఎఫ్) నాయకులు మద్దతు ప్రకటించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణిని విడనాడాలని హెచ్చరించారు. ఇన్నాళ్లుగా ఎస్ బిటిఈటి ద్వారా విద్యను కొనసాగిస్తూ భవిష్యత్ ఇంజినీర్లుగా ఎదగాలనే లక్ష్యంతో పాలిటెక్నిక్ కళాశాలల్లో చేరుతున్న విద్యార్థుల భవిష్యత్తును శక్తి స్కీమ్ పేరుతో గందరగోళంలోకి నెట్టడం సరికాదన్నారు. ఇప్పటికే ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థులకు తగిన ఉద్యోగావకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, ఎంతో మంది నిరుద్యోగులుగా మిగులుతున్నారని అన్నారు. ఇంజినీరింగ్, ప్రోగ్రామింగ్ తదితర సాంకేతిక విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్న పాలిటెక్నిక్ విద్యార్థులను కూడా శక్తి స్కీమ్‌లో విలీనం చేసి భవిష్యత్‌లో నిరుద్యోగులుగా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని వీడి జీవో నెం.97ను వెంటనే రద్దు చేసి ఎస్ బిటిఈటి ను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణలో ఢిల్లీ తరహాలో మరో జెన్ జడ్ ఉద్యమం ఉద్ధృతమయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. విద్యార్థుల ఆగ్రహాన్ని ప్రభుత్వం తక్కువగా అంచనా వేయవద్దని, పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు శ్రీకాంత్, సన్నీ గౌడ్, తిరుపతి, రాకేష్‌తో పాటు పలువురు పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జాహ్నవి చదువుకు 20,000 ఆర్థిక సాయం...
## మానవత్వం చాటుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు..

**పాల్వంచ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లయన్స్ క్లబ్ అఫ్ కిన్నెర పాల్వంచ సభ్యులు ఆర్థిక ఇబ్బందులతో పై చదువులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాల్వంచ పట్టణంలోని రాహుల్ గాంధీ నగర్ కు చెందిన జాహ్నవి విషయం తెలుసుకుని గురువారం లయన్స్ క్లబ్ అధ్యక్షులు చేపూరి బ్రహ్మాచారి జాహ్నవి పై చదువుల నిమిత్తం ( పోస్ట్ గ్రాడ్యుయేషన్ ) రూ 20,000/-ల చెక్కును ను జాహ్నవి తండ్రి ఈశ్వర్ కు ఆర్థిక సహాయం అందజేశారు.

## పలు కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు

**కరీంనగర్ :** జిల్లాలో నేరాలకు పాల్పడిన నిందితులకు న్యాయస్థానాల ద్వారా కఠిన శిక్షలు పడేలా కరీంనగర్ పోలీస్ కోర్టు విభాగం విశేష కృషి చేసింది. ఈ ఏడాది ఇప్పటివరకు 17 కీలక కేసుల్లో నిందితులకు జైలు శిక్షలు, జరిమానాలు విధిస్తూ కోర్టులు తీర్పులు వెలువరించాయి. ఇందులో మూడు హత్య కేసుల్లో నిందితులకు యావజ్జీవ కారాగార శిక్షలు ఖరారయ్యాయి. . జిల్లా క్రైమ్ రివ్యూ సమావేశంలో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేసిన కోర్టు డ్యూటీ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అదనపు పీపీలు, ఏపీపీలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

## కీసరలో టిఫిన్ సెంటర్లో అగ్ని ప్రమాదం

**మేడ్చల్ :** కీసర గ్రామంలో టిఫిన్ సెంటర్లో సిలిండర్ లీకేజీతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఉదయాన్నే టిఫిన్ తయారీ కోసమై సిలిండర్ వెలిగించడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి అక్కడున్న వారు వెంటనే అప్రమత్తమై బయటకు పరుగులు తీ శారు. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. . ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం...

**తుగ్గలి:** భారత ఎన్నికల సంఘం,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నందు అభ్యంతరాల సవరణ కొరకు ప్రత్యేక క్యాంపెయిన్లను నిర్వహిస్తున్నట్లు తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు.గురువారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 31.07.2026 నుండి 30.08.2026 వరకు క్లెయిములు మరియు అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందని ఆయన తెలియజేశారు.ప్రజలకు మరింత చేరువలో సేవలు అందించేందుకు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విస్తృతంగా నిర్వహించేందుకు ఆగస్టు నెల 22,23,29 మరియు 30 తేదీలలో కర్నూలు జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించబడుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమం నందు సంబంధిత బూత్ లెవల్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉండి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తారని,ఫారం-6 అర్హత కలిగిన కొత్త ఓటర్ల నమోదు చేస్తారని, ఫారం-7 ద్వారా మరణించిన వారు, ఇతర ప్రదేశాలకు తరలి వెళ్లిన వారి పేర్ల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తారని,ఫారం-8 ద్వారా పేరు, వయస్సు,చిరునామా వంటి వివరాలలో దిద్దుబాట్లు నిర్వహిస్తారని,ఫారం-8ఏ ద్వారా ఒకే నియోజకవర్గంలోపు చిరునామా మార్పులను అధికారులు నిర్వహిస్తారని ఆయన తెలియజేశారు.కావున కర్నూలు జిల్లా ప్రజలు,రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ ప్రత్యేక క్యాంపెయిన్ తేదీలను సద్వినియోగం చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చేసుకోవాలని తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు.

## దళితవాడ స్మశాన సమస్యను పరిష్కరించండి

**వారం రోజుల్లోపు పరిష్కరించకపోతే రోడ్లను దిగ్బందిస్తాం**

**సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి ఆనంద్ బాబు.**

**తుగ్గలి:** తుగ్గలి మండల కేంద్రంలో ఉన్న దళితవాడ స్మశాన సమస్యను పరిష్కరించి, మండల వ్యాప్తంగా గుంతలు పడిన రోడ్లను వారంలోపు మరమ్మతులు చేయకపోతే రోడ్లను దిగ్బందిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యం డి ఆనంద్ బాబు హెచ్చరించారు.గురువారం తుగ్గలి మండల కేంద్రంలోని రామాలయం కమ్యూనిటీ హాల్లో సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం సిపిఎం మండల నాయకులు రంగస్వామి అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం సిపిఎం మండల కమిటి బృందం రాతన మరియు తుగ్గలి మండల కేంద్రంలో గుంతలు పడ్డ రోడ్లను, తుగ్గలి దళితవాడ స్మశాన స్థలాన్ని పరిశీలించి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు యం.డి ఆనంద్ బాబు, మండల కార్యదర్శి శ్రీ రాములు, మండల నాయకులు రంగస్వామి మాట్లాడుతూ గ్రామాల మధ్యనే రోడ్లపై గుంతలు ఏర్పడి గ్రామ ప్రజలతో పాటు వాహనదారులు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏలిన వారికి మాత్రం ఏమాత్రం పట్టడం లేదని వారు విమర్శించారు.పత్తికొండ నుండి గుత్తికి వెళ్లే ప్రధానమైన రహదారిలో రాతన గ్రామంలో 20 మీటర్ల పరిధిలో గుంతపడి అనేకమంది ప్రమాదాల బారిన పడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.తుగ్గలి ప్రారంభంలోనూ, రైల్వే బ్రిడ్జి కింద గుంతల మయంగా ఉన్న గుర్తించడం లేదన్నారు,గత సంవత్సర కాలంగా రాతన తుగ్గలి ఎర్రగుడి జొన్నగిరి గ్రామాలలో రోడ్ల మరమ్మతులు నిర్వహించాలని ఆందోళనలు నిర్వహించి వినతి పత్రాలు ఇచ్చినా వినే వారే కరువయ్యారన్నారు.వారం రోజుల్లోపు ఈ రోడ్లు మరమ్మత్తులు చేయకపోతే రోడ్లను దిగ్బందించి నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. అలాగే తుగ్గలి మండల కేంద్రంలోని దళితవాడ స్మశాన వాటికకు వెళ్లాలంటే దళితపేట నుండి ఒకసారి వాగు దాటి బండి రస్తాలో వెళ్లి తిరిగి స్మశానం దగ్గరికి వెళ్లిన తర్వాత ఆ వాగును తిరిగి దాటాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు.వాగులు దాటేందుకు బ్రిడ్జిలు నిర్మించాలని ఎన్నిసార్లు మొత్తుకున్నా కనికరించకపోవడంతో దళితులే చందాలు వేసుకొని స్మశానం దగ్గర చిన్నపాటి బ్రిడ్జిని ఏర్పాటు చేసుకున్నారన్నారు.అయినా స్మశానంలోకి వాగు నీళ్లు వచ్చి గుట్టలు సైతం కొట్టుకుని పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.దళితపేట వద్ద బ్రిడ్జి నిర్మించడంతోపాటు స్మశానంలో మట్టితోలి గుట్టలు,అందులోని శవాలు కొట్టుకొని పోకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంగాధర్, ప్రసాద్,శికామణి,కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం
## పరిశీలించిన జనసేన తెర్నేకల్ వెంకప్ప

**దేవనకొండ :** ఆలూరు నియోజకవర్గంలోని పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన వసతులు, బియ్యం నాణ్యతను జనసేన పార్టీ ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ తెర్నేకల్ వెంకప్ప పరిశీలించారు.గత వారం తెర్నేకల్ జెడ్పీ హైస్కూల్ ను, నిన్న దేవనకొండ జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించి మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇటీవల సరఫరా అవుతున్న బియ్యం నాణ్యత గతంతో పోలిస్తే ఆశించిన స్థాయిలో లేదనే విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇది ఒక్క తెర్నేకల్ పాఠశాలకు మాత్రమే పరిమితమైన సమస్య కాదని, ఇతర పాఠశాలల్లో కూడా బియ్యం సరఫరా నాణ్యతను పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.బియ్యం గోదాం నుంచి పాఠశాలలకు చేరే వరకు సరఫరా వ్యవస్థలోని ప్రతి దశలో నాణ్యతను అధికారులు తనిఖీ చేసి, సమస్యకు మూల కారణాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ ని కోరారు.విద్యార్థుల ఆరోగ్యం, వారికి అందుతున్న ఆహారం విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని తెర్నేకల్ వెంకప్ప స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అరవింద్, నందు, చంటి,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు ఎండిపోతున్నాయి
## ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

సి. బెళగల్ కోడుమూరు నియోజకవర్గంలో భూగర్భ జలాలు ఎండిపోతున్నాయని త్రాగునీటికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు..ప్రజలు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారని కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి అన్నారు.శాసనసభసమావేశాల్లో భాగంగా ఆయన నియోజకవర్గంలోని నీటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.భూగర్భ జలాలు తగ్గిపోవడం వల్ల ప్రజలకు తాగు నీరు లభించక ఇబ్బందులు పడుతున్నారని,అలాగే వేసిన పంటలను కూడా రైతులు తొలగించాల్సి వస్తోందని, అసెంబ్లీలో సభ స్పీకర్ దృష్టికి తెచ్చారు.కోడుమూరు నియోజకవర్గానికి సాగు, తాగు నీరందించే కేసీ కెనాల్,గాజులదిన్నె ప్రాజెక్టుల ద్వారా వచ్చే నీటి వాటా ఆధారంగా కర్నూలు, కోడుమూరు,కల్లూరు మండలాలలోని గ్రామాలకు సక్ర మంగా తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## నిల్వ కోసం ఫారం పాండ్...

**పాల్వంచ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని నాగారంకాలనీ , తొగ్గూడం గ్రామపంచాయతీ పరిధిలోనీ రైతు బానోత్ బద్రు పొలంలో 20 , 20 మీటర్ల విస్తీర్ణంలో, 3 మీటర్ల లోతుతో ఫారం పాండ్ నిర్మాణాన్ని గురువారం ఎంపీడీవో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పి. రాజారావు మాట్లాడుతూ, ఫారం పాండ్‌లో నీటిని నిల్వ చేసుకోవడంతో పాటు చేపల పెంపకానికి కూడా అనుకూలంగా ఉంటుందని, తద్వారా రైతులకు అదనపు ఆదాయం లభించే అవకాశం ఉంటుందని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి. రాజారావు , వి బి జి రామ్, సిబ్బంది, గ్రామ సర్పంచ్ తేజావత్ వినోద్ కుమార్ మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.ఫారం పాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఎంపీడీవో పి. రాజారావు పాల్వంచ మండలంలోని తొగూడెం, జగన్నాధపురం, కారెగట్టు సత్యనారాయణపురం, మందారికలపాడు, లక్ష్మీదేవిపల్లి-జ, ఉలవనూరు, రేగులగూడెం, చంద్రలగూడెం మరియు మల్లారం గ్రామపంచాయతీలలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామపంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల ఎల్1, హౌట్ హౌసెస్ ఇళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత వివరాలను వెరిఫికేషన్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నవగీతం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
21 ఆగస్టు 2026

# దేశ భవితకు పునాది వేసిన నేత రాజీవ్ గాంధీ..

**దేశ ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం..**

**రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి.**





**జగిత్యాల/ధర్మపురి,ఆగస్టు20,(నవగీతం)** నేడు ప్రపంచ దేశాలతో పోటీపడి ప్రపంచం గర్వించే విధంగా భారతదేశం ఎదగడానికి కారణం దివంగత నేత, మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని నంది చౌరస్తాలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో భారత దేశానికి కంప్యూటర్లను పరిచయం చేశారని అన్నారు. వారి స్ఫూర్తితో మొదలైన కంప్యూటర్ ఈరోజు సాఫ్ట్ వేర్ రంగంలో భారతదేశానికి ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చిందని అన్నారు. లక్షలాదిమంది నైపుణ్యం పెంచుకొని ప్రపంచ దేశాల్లో సాఫ్ట్ వేర్ రంగాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు.దేశ భవిష్యత్తును నిర్ణయించే యువతకు ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఓటు హక్కు వయసు 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి భారతదేశ ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వాములను చేశారని అన్నారు. దేశ ఐక్యత కోసం రాజీవ్ గాంధీ గారు అనేక కార్యక్రమాలు నిర్వహించి ముందుకు సాగారని మంత్రి లక్ష్మణ్ కుమార్ గుర్తు చేశారు. దేశ ప్రజల కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహనీయులు ప్రాణ త్యాగాలు చేశారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతకు సమగ్రతకు పాటుపడాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు వేముల రాజు, సౌళ్ల భీమన్న తదితరులు పాల్గొన్నారు.

# మలేరియా నివారణ కార్యక్రమంపై కేంద్ర బృందం క్షేత్రస్థాయి పరిశీలన.



**ములుగు, ఆగస్టు 20,(,నవగీతం).** ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రం లోని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాలలో మలేరియా నివారణ మరియు నియంత్రణ కార్యక్రమాల అమలు తీరును పరిశీలించేందుకు మలేరియా సెంట్రల్ టీం ప్రతినిధి శ్రీ లక్ష్మణ్ , వారితో పాటు అశోక్ , సురేష్ గార్ల ఆధ్వర్యంలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరూరు పరిధిలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా బృందం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ల్యాబొరేటరీతో పాటు కృష్ణాపురం, కడేకల్ గ్రామాల్లో పర్యటించి మలేరియా నిర్ధారణ, రక్త నమూనాల సేకరణ, పరీక్షలు, కేసుల గుర్తింపు, రికార్డుల నిర్వహణ, అనుమానిత జ్వర కేసులపై తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను పరిశీలించింది. గ్రామీణ ప్రాంతాల్లో మలేరియా అనుమానిత కేసులను సకాలంలో గుర్తించడం, రక్త నమూనాలను సేకరించి పరీక్షించడం, పాజిటివ్ కేసులకు తక్షణమే తగిన చికిత్స అందించడం, కేసులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించడం వంటి అంశాలపై క్షేత్రస్థాయి సిబ్బందితో బృందం సమీక్ష నిర్వహించింది. అలాగే మలేరియా వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలకు దోమల నివారణ చర్యలు, పరిసరాల పరిశుభ్రత, దోమతెరల వినియోగం, జ్వరం వచ్చిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించడం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై కూడా వివరాలు సేకరించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధీర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవితేజ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భాస్కర్, దుర్గారావు, నరసింహారావు, వెంకటరెడ్డి, పి. వేణుగోపాలకృష్ణ తదితరులతో పాటు ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. మలేరియా నిర్మూలనలో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను మరింత పటిష్టం చేసి, అనుమానిత కేసులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తిని నియంత్రించేందుకు ఆరోగ్య శాఖ నిరంతరం చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి:

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సమీక్షా సమావేశానికి పూర్తి సమాచారంతో అధికారులు హాజరు కావాలి

మంత్రి పొంగులేటి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్





**జగిత్యాల, ఆగస్టు20,(నవగీతం)** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఆగస్టు 21న జగిత్యాల జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, గురువారం పరిశీలించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. పర్యటనలోని ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, శాఖల మధ్య సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.శంకుస్థాపన కార్యక్రమాలకు పకడ్బందీ ఏర్పాట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మధ్యాహ్నం 12 గంటలకు ధరూర్ క్యాంప్‌కు చేరుకుని నూతనంగా మంజూరైన జగిత్యాల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయలు,మాల్యాల,మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. శంకుస్థాపన కార్యక్రమాలు నిర్ణీత సమయానికి సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, బారికేడింగ్, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు.

**ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖికి అన్ని ఏర్పాట్లు చేయాలి**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని పరిశీలించి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడనున్న నేపథ్యంలో కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు.లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, కాలనీలో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ తదితర ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లబ్ధిదారులతో మంత్రి నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

**సమీక్షా సమావేశానికి పూర్తి సమాచారంతో హాజరు కావాలి**

జగిత్యాలలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో గృహ నిర్మాణం, రెవెన్యూ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు.సమీక్షా సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని మంత్రి సూచించారు. జిల్లాలో గృహ నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, లబ్ధిదారుల వివరాలు, నిర్మాణ దశలు, పెండింగ్ అంశాలు, రెవెన్యూ సమస్యలు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై సమగ్ర నివేదికలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.మంత్రి అడిగే వివరాలను వెంటనే అందించే విధంగా అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని, అసంపూర్ణ సమాచారం లేదా ఆలస్యానికి అవకాశం లేకుండా ముందస్తుగా అన్ని వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.

**సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలి**

మంత్రి పర్యటనలో ప్రతి కార్యక్రమం విజయవంతంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కార్యక్రమాల నిర్వహణలో చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం లేకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు.జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా నిర్వహించే ప్రతి కార్యక్రమం సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తో నిర్వహించే గృహ ప్రవేశాల కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పలు కాలనీలు పరిశీలనకు తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పర్యటనలో పాల్గొనే ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జగిత్యాల గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్, సంబంధిత అధికారులు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**తల్లాడ, ఆగస్టు 20 (నవగీతం)::** భారత మాజీ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నాయకులు కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొడుగునూరు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. "దేశాన్ని ఆధునిక సాంకేతిక యుగం వైపు నడిపించిన మహనీయుడు రాజీవ్ గాంధీ. కంప్యూటరీకరణ, టెలికాం విస్తరణతో పాటు యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి, పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షపాతి అని, కాంగ్రెస్ పాలనలోనే పేదలకు సంక్షేమ పథకాలు నిరంతరం అందుతాయి" అని స్పష్టం చేశారు. ?ఈ వేడుకల్లో భాగంగా మండలంలోని పలువురు అర్హులైన పేద లబ్ధిదారులకు నాయకులు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులకు చేరవేయడానికి కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా విభాగం మరియు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా విజయ్ నియామకం



**తల్లాడ, ఆగస్టు 20(నవగీతం):** సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయ దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా కొత్తపల్లి విజయ్‌ను మండల కమిటీ నియమించింది. ఈ సందర్భంగా తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా విజయ్‌ను మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ?ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరి లక్ష్మారెడ్డి, సొసైటీ చైర్మన్ దిరిశాల నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోవిందు శ్రీనివాసరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దుండేటి వీరారెడ్డి, నున్న శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి ఎం ప్రసాద్, కంచపోగు వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు, కల్లూరు టౌన్ ఇంచార్జ్ కోసూరు వెంకటేశ్వరరావు (కె.వి), జిల్లా కార్యదర్శి మర్సకట్ల బాబురావు, హెచ్‌డి కృష్ణారెడ్డి, తదితర మండల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు మరియు కార్యకర్తలు పాల్గొని విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

రెండో విడతకు లబ్ధిదారుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా..



**కరీంనగర్, ఆగస్టు 20,(నవగీతం)** జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. అర్హులైన పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గురువారం సాయంత్రం కలెక్టర్ చాంబర్‌లో గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో గుడిసెల్లో నివసిస్తున్న 407 మందికి ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వారికి వెంటనే ప్రొసీడింగ్‌లు అందించి, నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి 1,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనున్న నేపథ్యంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన ప్రతిపాదనలను ఇందిరమ్మ కమిటీల ద్వారా వెంటనే పంపించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. అదేవిధంగా పైకప్పు మార్పిడి (రూఫ్ రీప్లేస్‌మెంట్) కోసం ప్రతి నియోజకవర్గం నుంచి 500 మంది లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రూఫ్ రీప్లేస్‌మెంట్ కోసం ప్రభుత్వం రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించను న్నట్లు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి జాప్యం లేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి, లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, గృహ నిర్మాణ శాఖ పీడీ గంగారం, ఎంపీడీవోలు, గృహ నిర్మాణ శాఖ డీఈలు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన**

**ప్రతి గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా ప్రకటించేలా చర్యలు చేపట్టాలి**

**జగిత్యాల, ఆగస్టు20,(నవగీతం)** జగిత్యాల జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని టీజీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) సమావేశ మందిరంలో బాల్య వివాహాల నిషేధ చట్టం--2006 పై సూపర్వైజర్లు, సీడీపీవోల, ఎంపిఓల కోసం నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బి.ఎస్. లలిత, జిల్లా బాలల పరిరక్షణ కమిటీ సభ్యులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిషేధ చట్టంలోని నిబంధనలు, బాల్య వివాహాలను గుర్తించడం, నివారించడం, బాధిత బాలికలకు రక్షణ కల్పించడం, సంబంధిత అధికారులకు సమాచారం అందించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

**బాల్య వివాహాలు జరగడం మనందరికీ సిగ్గుచేటు**

ఈ సందర్భంగా టీజీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన మాట్లాడుతూ ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరుగుతుండటం మనందరికీ సిగ్గుచేటని అన్నారు. 16 నుంచి 18 సంవత్సరాల వయస్సులోనే బాలికలు గర్భం దాల్చుతున్నట్లు పీహెచ్‌సీల నుంచి అందుతున్న గణాంకాలు బాల్య వివాహాలు ఇంకా జరుగుతున్నాయనే విషయాన్ని సూచిస్తున్నాయని తెలిపారు.18 సంవత్సరాల లోపు గర్భం దాల్చిన మహిళల వివరాలను నిరంతరం పర్యవేక్షించాలని, అలాంటి కేసులు గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులు పూర్తి వివరాలను పరిశీలించి బాల్య వివాహం జరిగిందా లేదా నిర్ధారించాలని సూచించారు. బాల్య వివాహాలు జరిగిన తరువాత అడ్డుకోవడం కంటే, అసలు బాల్య వివాహం జరగకుండా ముందస్తు అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యమని అన్నారు.బాల్య వివాహాల బాధితులను ఇతరుల పిల్లలుగా కాకుండా మన సొంత పిల్లలుగా భావించినప్పుడే వారికి సరైన న్యాయం చేయగలమని తెలిపారు. జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరగకుండా అరికట్టాలని ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. బాల్య వివాహాలను అడ్డుకునే ప్రతి ఒక్కరినీ అభినందించి ప్రోత్సహించాలని అన్నారు.







**బాలికలందరూ పాఠశాలల్లో ఉండేలా చూడాలి**

ప్రతి ఆడపిల్లకు నాణ్యమైన పౌష్టికాహారం, విద్య అందేలా చూడాలని మర్రిపల్లి చందన అన్నారు. ప్రతి కిశోర బాలిక పాఠశాలలో ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఏ బాలికైనా పాఠశాలకు దూరమైతే వెంటనే గుర్తించి తిరిగి విద్యలో కొనసాగించడంతో పాటు అవసరమైతే వృత్తి విద్య, నైపుణ్య శిక్షణ కోర్సుల్లో చేర్పించాలని తెలిపారు.ప్రతి నిర్ణయంలోనూ బాలల ఉత్తమ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. బాలికలకు చిన్ననాటి నుంచే తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం కల్పించడంతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా విద్య, నైపుణ్యాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు.బాల్య వివాహం నిర్వహించిన వారితో పాటు అందులో పాల్గొన్న వారికి కూడా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రతి గ్రామాన్ని బాల్య వివాహ రహిత గ్రామంగా ప్రకటించే దిశగా చర్యలు చేపట్టాలని, జగిత్యాల జిల్లాను పూర్తిస్థాయి బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు.బాలురను కూడా చిన్ననాటి నుంచే మహిళలను సమానంగా గౌరవించేలా, సున్నితమైన మనస్తత్వంతో పెంచాలని సూచించారు. మహిళలపై హింస, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి అంశాలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.

**బాల్య వివాహాలకు సమాజంలో ఉన్న అభద్రతా భావమే ప్రధాన కారణం :: అదనపు కలెక్టర్ బి.ఎస్. లలిత**

అదనపు కలెక్టర్ బి.ఎస్. లలిత మాట్లాడుతూ కట్నం, బాల్య వివాహాలు, ఇంట్లో మహిళలపై హింస తీవ్రమైన నేరాలని అన్నారు. వివాహానికి ముందు బాలుడు, బాలిక శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నారా అనే అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. చట్ట ప్రకారం బాలికకు కనీసం 18 సంవత్సరాలు, బాలుడికి 21 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహం జరగాలని తెలిపారు.సమాజంలో నెలకొన్న అభద్రతా భావమే బాల్య వివాహాలకు ముఖ్య కారణాల్లో ఒకటని అన్నారు. ఆడపిల్లలకు తల్లిదండ్రులు అందించాల్సిన అత్యంత విలువైన ఆస్తి చదువేనని పేర్కొన్నారు. చిన్నతనం నుంచే బాలికలకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం కల్పించాలని, సమాజంలోని పరిస్థితులపై అవగాహన కల్పించాలని సూచించారు.ఆడపిల్లలను చిన్ననాటి నుంచే ఆర్థికంగా స్వతంత్రంగా నిలబడేలా విద్య, నైపుణ్యాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. బాలురకు మహిళలను గౌరవించడం, సమానత్వ భావనతో వ్యవహరించడం నేర్పించాలని తెలిపారు. వివాహం కాలేదని లేదా పిల్లలు లేరని ఎవరినీ తక్కువగా చూడకుండా సమాజంలో ఆలోచనా విధానం మారాల్సిన అవసరం ఉందన్నారు.

**క్షేత్రస్థాయి సిబ్బంది అవగాహనతో అనేక బాల్య వివాహాల నివారణ**

జిల్లా బాలల పరిరక్షణ కమిటీ సభ్యుడు శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు తదితర క్షేత్రస్థాయి సిబ్బందికి బాల్య వివాహాల నిషేధ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా అనేక బాల్య వివాహాలను ముందుగానే గుర్తించి అడ్డుకోగలిగామని తెలిపారు.బాల్య వివాహం నిర్వహించడం తీవ్రమైన నేరమని, బాల్య వివాహాలకు సహకరించే, నిర్వహించే లేదా అందులో పాల్గొనే వ్యక్తులు చట్టపరమైన చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, ప్రభుత్వం ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు.జిల్లా కలెక్టర్ సహకారంతో బాల్య వివాహాల నుంచి రక్షించిన బాలికలకు ఉచిత విద్య అందిస్తున్నామని, బాలురకు అవసరమైన ప్రాథమిక విద్యతో పాటు నైపుణ్య విద్య అందిస్తున్నామని తెలిపారు.బాలికలు పాఠశాల మానేయకుండా, ముఖ్యంగా ప్రమాదానికి గురయ్యే అవకాశమున్న బాలికలను గుర్తించి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తల్లులను కూడా భాగస్వాములను చేసి బాల్య వివాహాల దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని అన్నారు.

**సూపర్‌వైజర్ షైనీ మత్యూకు సన్మానం**

అనంతరం జిల్లా సంక్షేమ శాఖలో సూపర్‌వైజర్ గా విధులు నిర్వహిస్తున్న షైనీ మత్యూ కుమార్తె ప్రతిభ గ్రూప్--1 ద్వారా డీఎస్పీగా ఎంపికైన సందర్భంగా అధికారులు ఆమెను సన్మానించి అభినందించారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగిన ప్రతిభ డీఎస్పీ ను ఆదర్శంగా తీసుకొని బాలికలు, యువతకు స్ఫూర్తిగా నిలిచెలాచేయాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డా. భాస్కర్,జిల్లా విద్యాశాఖ అధికారి రాము, జిల్లా పంచాయతీ అధికారి మదన్ మోహన్, సహాయ కార్మిక కమిషనర్ సురేందర్, డి పి ఆర్ ఓ వి. శ్రీధర్, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు విజయ లక్ష్మీ, శ్రీనివాస్, శివకుమార్, సంబంధిత అధికారులు, ఎంపీఓలు, సీడీపీవోలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆకర్షణలకు గురై మోసపోవద్దు -- ఆవుల సంపత్ యాదవ్

కరీంనగర్, ఆగస్టు20,(నవగీతం):







కరీంనగర్: డాక్టర్స్ స్ట్రీట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (బాలికలు)లో మహిళా శిశు సంక్షేమ శాఖ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్ యాదవ్ పాల్గొని బాలికలకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, సైబర్ మోసాలు, సోషల్ మీడియా వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలికలు ఆకర్షణలకు గురై అపరిచితులను నమ్మి మోసపోవద్దని సూచించారు. స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని, అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని తెలిపారు. మత్తు పదార్థాలు వివిధ రూపాల్లో, కొన్నిసార్లు చాక్లెట్లు వంటి పదార్థాల ద్వారా కూడా పిల్లలను ఆకర్షించే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని, ఎలాంటి అనుమానాస్పద పరిస్థితులు ఎదురైనా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు సమాచారం అందించాలని ఆవుల సంపత్ యాదవ్ సూచించారు.ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ సుందరగిరి సాయికిరణ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిరాదరణకు గురైన వృద్ధ దంపతుల అంశంపై

**జిల్లా సంక్షేమ అధికారి విచారణ**






**కరీంనగర్, ఆగస్టు20(నవగీతం)** కుమారులు పట్టించుకోకపోవడంతో దీన స్థితిలో ఉన్న వృద్ధ దంపతులను స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు చెరదీసి.. కరీంనగర్ జిల్లాలోని వెలిచాల గ్రామంలో ఉన్న స్పందన వృద్ధాశ్రమంలో చేర్పించారని మైత్రి చానల్లో వచ్చిన కథనంపై మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ అధికారులు స్పందించారు. జిల్లాకేంద్రంలోని కిసాన్ నగర్ కు చెందిన వృద్ధ దంపతులు గన్నులక్ష్మి మోహన్ దీన స్థితిపై మీడియాలో వచ్చిన కథనానికి జిల్లా మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ అధికారులు స్పందించారు.కిసాన్ నగర్ కు చెందిన వృద్ధ దంపతులు గన్ను లక్ష్మి మోహన్ కు ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు. చాలా కాలం చిన్న కుమార్తె వద్ద ఉండగా. ఇటీవల అనారోగ్యానికి గురవడంతో మంథని లో ఉన్న చిన్న కుమారుడు వద్దకు వెళ్లారు. అక్కడ నెల రోజుల చికిత్స పొందారు. చిన్న కుమారుడు వృద్ధ దంపతులను ఆటో లో కరీంనగర్ పంపించాడు. ఇక్కడ ఎవరూ పట్టించుకోక పోవడంతో ఆటో డ్రైవర్ వీరిని జీజీ హెచ్ లో వదిలి వెళ్ళాడు. వరండాలో వర్షంలో వీరిని చూసి చలించిన స్థానికులు మీడియాకు సమాచారం ఇచ్చారు.స్థానికంగా ఉన్న వారి పెద్దకుమారుడిని ఆసుపత్రికి రప్పించగా.. తాను అద్దె ఇంట్లో ఉంటున్నానని.. తల్లిదండ్రులను పోషించే శక్తి లేదని చేతులెత్తేశాడు. తల్లిదండ్రుల పోషణ సంరక్షణ చట్టం అనుసరించి పూర్తి విచారణ జరిపి తదుపరి చర్య తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి తెలిపారు.

# తహసీల్దార్ కార్యాలయ ఆకస్మిక తనిఖీ




**మంచిర్యాలరూరల్** మంచిర్యాల నియోజక వర్గంలోని హాజీపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని అదన పు కలెక్టర్(రెవిన్యూ)వి. రాములు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా,భూ భారతి దరఖాస్తులను రికార్డులను అనుసరించి వేగవంతంగా పరిష్కరించాలని పేర్కొన్నారు.ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన అనామలీస్ కు నోటీసుల జారీ,తదుపరి చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులు అన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించి, సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భూసంబంధిత దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, సాధ్యమైనంత తొందరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ

# బీసీ నేతలకు బుద్ధి రావాలి

**బీసీల న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడాలి**

**బీసీ మహిళా రాష్ట్ర కన్వీనర్, అడ్వకేట్ పేరం అలేఖ్య**

**మంచిర్యాల :** తెలంగాణలో బీసీలకు సామాజిక న్యాయం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం సాగుతున్న పోరాటాన్ని కొందరు బీసీ నేతలు తమ కుటుంబ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం సిగ్గుచేటని బీసీ మహిళా రాష్ట్ర కన్వీనర్, అడ్వకేట్ పేరం అలేఖ్య విమర్శించారు. బీసీల సమస్యలను పక్కనపెట్టి వ్యక్తిగత, కుటుంబ వివాదాలను బీసీలపై దాడిగా చిత్రీకరిస్తూ సెంటిమెంట్‌తో చెలగాటం ఆడటం సరైంది కాదన్నారు. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, సమగ్ర కులగణన, స్థానిక సంస్థల్లో తగిన ప్రాతినిధ్యం వంటి అంశాలపై సామాన్య బీసీ బిడ్డలు ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నారని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ చేసిన విషయం తెలిసిందే. పదవులు అనుభవించిన కొందరు బీసీ నేతలు మాత్రం అసలు సమస్యలను పక్కనపెట్టి కుటుంబ వివాదాలను బీసీ సమస్యలుగా చిత్రీకరించడం ద్వారా సమాజాన్ని

## కమాన్ పూర్ లో రాజీవ్ గాంధీ జయంతి

**కమాన్‌పూర్ :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్‌గాంధీ దేశ అభివృద్ధికి, ఆధునిక సాంకేతిక రంగం అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. యువతకు ప్రాధాన్యతనిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు కాంగ్రెస్ శ్రేణులు అంకితమై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు రంగు సత్యనారాయణ గౌడ్, గుమ్మడి శ్రీనివాస్, బొంగోని సదయ్య,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెబల్ రాజ్ కుమార మాజీ ఎంపీటీసీ లు శేవ్వా శంకరయ్య,పిల్లి చంద్ర శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెన్ రెడ్డి కిషన్ రెడ్డి, మల్యాల మహేష్ గౌడ్, మహమ్మద్ యూసుఫ్ (లల్లు)ఉప సర్పంచ్ రాజమహేందర్, నగునూరి నర్సయ్య గౌడ్, చిగురు రవీందర్, ఇనగంటి శ్రావణ్ కుమార్ చాట్ల గట్టయ్య,మేడగొని విజయ్, చాట్ల రాయమల్లు, కాడిపల్లి సుమన్, కోలేటి సురేష్, కొంతం శ్రీనివాస్, పచ్చునూరి రాజకుమార్, బోనాల పవన్, వెంగళి రాజయ్య,గర్రెపల్లి వెంకన్న, దాసరి రామస్వామి, మల్యాల చిన్న తిరుపతి, బత్తిని శ్రీనివాస్, బొంగుని వీరయ్య, బంగారి శ్రీనివాస్, ఆరేల్లి శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు

## నేర నియంత్రణ, కేసుల దర్యాప్తులో వేగం పెంచాలి

**భూత్పూర్ సర్కిల్ కార్యాలయం వార్షిక తనిఖీ నిర్వహించిన జిల్లా ఎస్పీ డి.జానకి,**

**మహబూబ్ నగర్** పోలీస్ స్టేషన్ల పనితీరు, కేసుల దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా ఎస్పీ డి.జానకి, సూచించారు. గురువారం భూత్పూర్ సర్కిల్ కార్యాలయాన్ని వార్షిక తనిఖీలో భాగంగాఎస్పీ పరిశీలించి, సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల పరిస్థితి, కేసుల దర్యాప్తు తదితర అంశాలను సమీక్షించారు. ఇన్‌స్పెక్టర్ స్థాయిలో దర్యాప్తు చేస్తున్న కేసులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి, నాణ్యమైన ఆధారాలతో కేసులను కోర్టులో సమర్థవంతంగా నిరూపించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి కేసు దర్యాప్తు పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని తెలిపారు. సర్కిల్‌పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల రాఊూలతో క్రమం తప్పకుండా నేర సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ, ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదవుతున్న నేరాలపై విశ్లేషణ చేయాలని సూచించారు. నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, పాత నేరస్తులు, రౌడీషీటర్లు మరియు అనుమానితుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రజలకు పోలీసులపై నమ్మకం మరింత పెరిగేలా బాధ్యతాయుతమైన, ప్రజా అనుకూల పోలీసింగ్‌ను కొనసాగించాలని తెలిపారు. తప్పుదోవ పట్టిస్తున్నారని అలేఖ్య ఆరోపించారు. “ఇది బీసీ వాదం కాదు.. అవకాశవాదం” అని ఆమె తీవ్రంగా వ్యాఖ్యానించారు. బీసీల ఓట్లతో గెలిచి అధికారాన్ని, పదవులను అనుభవించిన వారు బీసీ హాస్టళ్ల అభివృద్ధి, బీసీ కార్పొరేషన్ల బలోపేతం, బీసీ విద్యార్థుల విద్యా, ఉపాధి అవకాశాల కోసం ఎంత మేరకు కృషి చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల పేరు రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకోవడం మానుకోవాలని సూచించారు. బీసీ వాదం అంటే ఒక కుటుంబానికి రక్షణ కవచం కాదని, రాష్ట్రంలోని వందలాది బీసీ కులాల ఆత్మగౌరవం, హక్కులు, భవిష్యత్తు కోసం నిలబడటమే నిజమైన బీసీ వాదమని ఆమె అన్నారు. కులగణన, రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలపై బీసీ సమాజం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇకనైనా బీసీ నేతలు వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి బీసీల సమస్యలపై దృష్టి సారించాలని, బీసీల బాధను రాజకీయాలకు అమ్ముకోవడం మానుకుని వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిజాయితీగా పోరాడాలని పేరం అలేఖ్య కోరారు.

## రాజీవ్‌గాంధీ ఆలోచనలు యువతకు మార్గదర్శకం

**కరీంనగర్** మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఆలోచనలు నేటి యువతకు మార్గదర్శకమని కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు అన్నారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా రాజీవ్‌చౌక్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్‌రావు మాట్లాడుతూ.. 18 ఏళ్లకే యువతకు ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యంలో వారి భాగస్వామ్యాన్ని పెంచిన దార్శనికుడు రాజీవ్‌గాంధీ అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో 21 ఏళ్లు నిండిన యువతకు ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేసే అవకాశం కల్పించే దిశగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. సాంకేతికత, యువత, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి రాజీవ్‌గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆకుల నరసన్న, వైద్యుల అంజన్‌కుమార్, కోమటిరెడ్డి

నవగీతం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
21 ఆగస్టు 2026

## డబ్బుతో నన్ను ఎవరూ కొనలేరు: రాజ్‌పాల్ యాదవ్




ప్రముఖ బాలీవుడ్ హాస్యనటుడు రాజ్‌పాల్ యాదవ్ గత కొంతకాలంగా చెక్ బౌన్స్ కేసుల వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తనపై వస్తున్న విమర్శలు, ఆర్థిక ఇబ్బందులు మరియు న్యాయపరమైన వివాదాలపై ఆయన స్పందించారు. సినిమా పట్ల తనకు ఉన్న అనుబంధాన్ని, అంకితభావాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బుతో కొలవలేమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డబ్బుతో నన్ను ఎవరూ కొనలేరంటూ తేల్చిచెప్పారు. 2013 నుంచి 2016 మధ్య కాలంలో తలెత్తిన సంక్షోభం వల్ల తాను కోట్లల్లో నష్టాన్ని చవిచూశానని ఆయన తెలిపారు. ఈ చట్టపరమైన చిక్కుల కారణంగా తన వృత్తిపరమైన ప్రయాణానికి తీవ్ర విఘాతం కలిగిందని, విదేశాల్లో జరగాల్సిన కనీసం 50కి పైగా పర్యటనలు, టూర్లను కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, అనివార్య పరిస్థితుల వల్ల తన పారితోషికాన్ని కూడా తగ్గించుకోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు. డబ్బు కంటే కళే తనకు ముఖ్యమని చెబుతూ.. తాను కేవలం సినిమా విద్యార్థినని, నటనలో పరిపూర్ణత సాధించడమే తన లక్ష్యమని రాజ్‌పాల్ యాదవ్ అన్నారు. ఎన్ని కష్టాలు, సవాళ్లు ఎదురైనా ప్రేక్షకులు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలు ఎప్పటికీ మారలేదన్నారు. విమానాశ్రయాల్లో ప్రతిసారీ వందలాది మంది అభిమానులు వచ్చి తనతో సెల్ఫీలు దిగడమే ప్రజల నుంచి తనకు లభిస్తున్న నిజమైన ఆదరణకు నిదర్శనమని ఆయన తెలిపారు. గతంలో నటుడు రాజ్‌పాల్ యాదవ్ దర్శకత్వంలో తెరకెక్కిన 'అటా పటా లపట్టా' (ఘ్ఘు ాఘ్ఘు ాఘుజూఘ్ఘు) సినిమా ఆయన కెరీర్‌లో ఒక ముఖ్యమైన మైలురాయి. ఈ చిత్రం కోసం ఆయన పెద్దఎత్తున అప్పులు చేసి భారీ వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టారు. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో ఆయన తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నారు. ఈ నేపథ్యంలోనే తలెత్తిన లావాదేవీల వివాదాలు కోర్టుల వరకు వెళ్లాయి. ఈ విఫల ప్రయత్నం కారణంగా తలెత్తిన ఆర్థిక సమస్యలు చెక్ బౌన్స్ కేసులకు దారితీశాయి. దీనికి సంబంధించి పలు వేర్వేరు చెక్ బౌన్స్ కేసుల్లో ఢిల్లీ హైకోర్టు రాజ్‌పాల్ యాదవ్‌ను దోషిగా తేల్చింది. ప్రతి కేసుకు సంబంధించి ఫిర్యాదుదారునికి భారీ మొత్తంలో నష్టపరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది.

## ధర్మస్థల నియోజకవర్గం



సుమన్, సాయికుమార్, నటరాజ్, వరుణ్‌సందేశ్, వితికా షేరు ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న చిత్రం 'ధర్మస్థల నియోజకవర్గం'. జై జ్ఞానప్రభ తోట దర్శకత్వంలో మేరుం భాస్కర్ నిర్మిస్తున్న ఈ పొలిటికల్ ఎంటర్‌టైనర్ సెప్టెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్‌ని నిర్వహించారు. నటీనటులంతా ఈ సినిమాలో భాగమైనందుకు ఆనందం వెలిబుచ్చారు. అన్ని వర్గాలకూ నచ్చే ఓ మంచి కథతో థియేటర్లలోకి రాబోతున్నామని దర్శకుడు జై జ్ఞానప్రభ తోట నమ్మకం వెలిబుచ్చారు. ఇంకా నిర్మాత మేరుం భాస్కర్, పీవీఆర్ సినిమాస్ ప్రతినిధి ఉదయ్ కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి మాటలు: అస్లాం, కెమెరా: వెంకట హనుమ, సంగీతం: మహావీర్ ఎల్లంధర్.




## హైప్ పెంచేస్తున్న సుహాస్, సూరి 'మండాడి' పోస్టర్లు

టాలీవుడ్ యాక్టర్ సుహాస్ వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో నటిస్తోన్న తమిళ చిత్రం మండాడి (మీఖఅఝుఅఐ). సుహాస్ కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్న ఈ మూవీలో తమిళ నటుడు సూరి మరో లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. సెల్ఫీ ఫేం మతిమారన్ పుగళేంది డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ సెప్టెంబర్ 10న తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఏదో ఒక అప్‌డేట్ అందిస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన రషెస్ నెట్టింట హల్ చల్ చేస్తుండగా సుహాస్ బర్త్ డే స్పెషల్ ఒకటి ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. మరోవైపు సెన్సార్ బోర్డు ఈ చిత్రానికి క్లీన్ యూ/ఏ 16ం సర్టిఫికెట్ జారీ చేసినట్టు తెలియజేస్తూ సూరి బోటు రైడ్ చేస్తూ అగ్రెసివ్‌గా ఉన్న లుక్‌ను షేర్ చేశారు. ఈ లుక్ మండాడిపై హైప్ పెంచేస్తోంది. తెలుగు రాష్ట్రాల్లో మండాడి థియాట్రికల్ రైట్స్‌ను పాపులర్ టాలీవుడ్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ దక్కించుకుంది. దీంతో మండాడి సినిమాపై అంచనాలు మరింత పెరిగిపోతున్నాయి. తీర ప్రాంతం, మత్స్యకారుల నేపథ్యంలో స్పోర్ట్స్ డ్రామాగా వస్తోన్న ఈ మూవీలో సుహాస్ సాట్టపులి రోల్‌లో కనిపించబోతున్నాడు. మహిమా నంబియార్ కీలక పాత్రలో నటిస్తుండగా.. సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తుండగా.. ఆర్‌ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ తెరకెక్కిస్తోంది.




## శర్వానంద్ 'భోగి' సినిమా విడుదల వాయిదా.. అసలు కారణం ఇదే!

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ హీరోగా, మాస్ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. భారీ అంచనాల మధ్య రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రాన్ని వాస్తవానికి ఆగస్టు 28న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయాలని మేకర్స్ గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, తాజాగా చిత్ర యూనిట్ నుంచి వెలువడిన సమాచారం ప్రకారం ఈ సినిమా అనుకున్న సమయానికి ప్రేక్షకుల ముందుకు రావడం లేదు. వీఎఫ్ఎక్స్ (ఎఖీశ) పనులకు మరింత సమయం పడుతుండటంతో ఈ సినిమా విడుదలను వాయిదా వేసినట్లు తెలుస్తుంది. సినిమాలోని విజువల్ స్కేల్, పీరియడ్ వరల్డ్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌లను ఎక్కడా రాజీ పడకుండా అత్యుత్తమంగా తీర్చిదిద్దే ఉద్దేశంతోనే ఈ వాయిదా వేసినట్లు తెలిపారు. వీఎఫ్ఎక్స్ పనులు పూర్తిగా పూర్తయిన తర్వాత కొత్త రిలీజ్ డేట్‌ను త్వరలోనే ప్రకటించనున్నట్లు స్పష్టం చేశారు. 1960ల నాటి ఉత్తర తెలంగాణ--మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో ఈ బలమైన కథ సాగనుండగా, ఇందులో శర్వానంద్ 'గంగా' అనే అత్యంత ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో ఆయన సరసన అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమా క్లైమాక్స్ కోసం చిత్రబృందం ఏకంగా 30 రోజుల పాటు సాగిన భారీ యాక్షన్ షెడ్యూల్‌ను ఇటీవల విజయవంతంగా పూర్తి చేసింది. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె.రాధామోహన్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది.



Printed Published, Owned by PEMBI MAHENDHAR Printed at Saketh Publications, 312. Trinetra Complex, Sangareddy, Telangana 502001. Published from 11-65/49, PEDDAMMAWADA, MALLAPUR, JAGITIAL, TELANGANA - 505331. PH: 9912484184. Email : navageetamnews@gmail.com PRGI.NO:TGTEL/26/A2002. EDITOR: PEMBI MAHENDHAR.